01ATP07F_01ATP07F.qxd 07-08-2023 PM 11:10 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 08 ఆగస్టు 2023 పేజీలు : 04

జగనన్నకు చెబుదాం పిటిషన్లును పరిష్కరించాలి

-అర్జీలు రీఓపెన్ కాకుండా నాణ్యతగా పరిష్కరించడం అత్యంత కీలకం -జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 7 ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం పిటిషన్లను పరిశీలించి పరిష్కరించాలని, అర్జీలు రీఓపెన్ కాకుండా నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలు స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డిఆర్ఓ గాయత్రిదేవి, ట్రైనీ కలెక్టర్ కుషాల్‌జైన్, జిల్లా పరిషత్ సిఇఒ బాస్కర్‌రెడ్డి, హౌసింగ్ పిడి కేశవనాయుడు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 427 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమం కింద వచ్చిన పిటిషన్లను పరిష్కరించే సమయంలో పరిశీలన అన్నది ఖచ్చితంగా జరగాలన్నారు. ఈ కార్యక్రమం మే నెల నుండి ప్రారంభమైందన్నారు. ఈ కార్య క్రమం కింద ఎన్ని పిటిషన్లు వచ్చాయి. ఎన్ని పిటిషన్లకు పరిష్కారం చూపించారు అనేది చూసుకుని పిటిషన్లకు నాణ్యమైన పరిష్కారం చూపించాలన్నారు. పరిష్కరించని పిటిషన్లకు ఫోన్ చేయాలని, అర్జీదారుల నుండి సంతృప్తి స్థాయి సమాధానం రావాలన్నారు. ఇతర జిల్లాల కన్నా అసంతృప్తి స్థాయి జిల్లాలో కొంచెం ఎక్కువగా వుందని, సంతృప్తి స్థాయి పెరిగేగా పిటిషన్లకు నాణ్యమైన పరిష్కారం చూపించడం ముఖ్యమన్నారు. హౌసింగ్, రెవెన్యూ, అగ్రికల్చర్, పంచాయతీరాజ్ శాఖల పరిధిలో సంతృప్తి స్థాయిని మరింత పెంచాలన్నారు. వైఎస్ఆర్ వాహన మిత్ర కింద వచ్చిన దరఖాస్తులను పెండింగ్ వుంచకుండా పరిష్కరించాలన్నారు. జగనన్న తోడు పథకం ప్రారంభమైందని ఈ పథకం కింద మంజూరైన యూనిట్లను గ్రౌండ్‌చేయాలన్నారు. పిఎం కిసాన్ పథకం కింద రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేయడం జరిగిందని, రైతుల ఈకెవైసి ప్రక్రియను వెంటనే పూర్తి చేయించాలన్నారు. జిల్లా అధికారులు మరింత బాగా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, పిఆర్ ఎస్ఇ భాగ్యరాజ్, ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సురేంద్ర, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఇషాన్‌బాష, సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి రూప్లానాయక్, ఫిషరీష్ డిడి శాంతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థిగా మక్బూల్ ఖరారైనట్లేనా..?

- నాయకులతో ఊపందుకున్న మక్బూల్ మంతనాలు - అందరి సహకారం కోరుతున్న వైనం

రాష్ట్ర ముఖ్యమంత్రితో కలిసిన మైనార్టీ నేత మక్బూల్ (ఫైల్), ఇన్‌చార్జ్ మంత్రితో కలిసిన మక్బుల్ (ఫైల్)

కదిరి, ఆగస్టు 7 ప్రభాతవార్త

కదిరి నియోజకవర్గ వైసీపీలో రోజురోజుకు రాజకీయ వేడి వేడెక్కుతోంది. అనూహ్యంగా వైసీపీ నియోజకవర్గ అభ్యర్థిగా, మైనార్టీ నేత పారిశ్రామిక వేత్త మక్బూల్ పేరు తెరమీదికి రావడంతో చర్చనీయాంశంగా మారింది. వీటికి తోడు మక్బూల్ కదిరి మున్సిపాలిటీ, నియోజకవర్గంలోని ద్వితీయ శ్రేణి నాయకులను అంతర్గతంగా కలిసి మద్దతి కోరడం, ఆశావహకులను కలిసి తమ సహకారం అందించాలని ఇప్పటికే కోరినట్లు తెలుస్తోంది. గతంలో ఎన్నడూ లేని మక్బూల్ పేరు ఇప్పుడు తెరపైకి రావడంతో ఆశావహులు కూడా అవాక్కవుతున్నారు. అసలు ఈ మక్బూల్ ఎవరు, ఎక్కడివారు అన్న చర్చ కూడా ఎక్కడ చూసినా వినపడుతోంది. వైసీపీలోని కొంత మంది మక్బూల్ పేరు ఖరారైందని చెప్పుకోవడం జరుగుతోంది. ఈ విషయంపై కొంత మంది ఆశావహులు నిజమే అని చెప్పడంతో దాదాపుగా కదిరి నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా మక్బుల్ ఖరారైనట్లేనని తెలుస్తోంది. రెండు మూడు రోజుల్లో మక్బూల్ కదిరి నియోజకవర్గంలోని తలుపుల మండలం నుంచి తమకు నాయకుల మద్దతు కోరేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే వైసీపీ సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, యువనాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, ప్రముఖ నాయకులను కూడా కలిసినట్లు సమాచారం.

మక్బుల్ఎవరు..? :

మక్బుల్ పేరు ఇటీవల కాలంలో కదిరి నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. మక్బూల్ ప్రముఖ పారిశ్రామిక వేత్తగా మైనార్టీ ఓటు శాతం ఎక్కువగా ఉండటంతో జరగబోయే ఎన్నికల్లో మైనార్టీ ఓట్లు గట్టిగా లాగడంతోపాటు ప్రత్యర్థికి ధీటుగా ఉంటారని సర్వేలో తేలినట్లు తెలుస్తోంది. ఇప్పటికే రీజనల్ కోఆర్డినేటర్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధీటైన అభ్యర్థులు, సామాజిక సమీకరణలో భాగంగా, అభ్యర్థిని మార్చులు చేయాలని ఆలోచన ఉన్నట్లు తెలుస్తోంది. మక్బూల్ మైనార్టీ వర్గంలో మంచి పరిచయాలు ఉండటంతోపాటు సేవా కర్తగా గుర్తింపు ఉంది. ఆశావహుల్లో కూడా అధిష్టానం ఇప్పటికే సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది.

అందరినీ కలుపుకోవడమే ధ్యేయంగా.. :

మైనార్టీ నాయకులు మక్బూల్ పేరు దాదాపుగా ఖరారు కావడంతో ఇతను అందరినీ కలుపుగోలు తెచ్చుకుని ఎన్నికల బరిలోకి దిగాలన్న ఆలోచనలో ఉన్నారు. ప్రధానంగా ఆశావహులతోపాటు, ద్వితీయ శ్రేణినాయకులను కలుపుకుని ఎలాగైనా విజయం సాధించాలన్న ధ్యేయంతో మక్బూల్ ఉన్నారు. ఆ మేరకు ఆశావహులను కలుపుకునే విషయంలో ఇప్పటి నుంచి ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

కలిసి చేస్తే విజయం మాదే.. :

కలిసి కట్టుగా అంతర్గత విబేదాలు మాని పని చేస్తే వచ్చే ఎన్నికల్లోకూడా వైసీపీ అభ్యర్థి విజయం తథ్యమని వైసీపీ వర్గాలు పేర్కొంటున్నాయి. టికెట్టు ఎవరికి ఇచ్చినా కలిసి కట్టుగా పార్టీ కోసం పని చేస్తే మాత్రం విజయం తమదే అని వైసీపీ వర్గాలు పేర్కొంటున్నాయి. గత 2014, 2019 ఎన్నికలతో పోల్చితే వచ్చే ఎన్నికల్లో కూడా అఖండ విజయం సాధించి తీరుతామని వైసీపీ వర్గాలు పేర్కొంటున్నాయి.

ప్రజల్లో సంతృప్తి స్థాయిని పెంచేలా

స్పందన అర్జీలను పరిష్కరించండి

-జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

స్పందనలో అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 07, ప్రభాతవార్త ప్రతినిధి:

తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్న నమ్మకంతో ఎంతో మంది ప్రజలు స్పందన కార్యక్రమంలో అర్జీలు అందిస్తున్నారని, వారిలో సంతృప్తి స్థాయిని పెంచేలా అర్జీలను పరిష్కరించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ అధికారి శివారెడ్డి, వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజల నుండి 226 అర్జీలను స్వీకరించారు. అనంతరం డివిజన్, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన అర్జీలను ఎప్పటికప్పుడు ఎలాంటి పెండింగ్ లేకుండా నాణ్యమైన పరిష్కారం అందించాలని, అర్జీలు రీ ఓపెన్ కాకుండా ఎలాంటి అలసత్వం వహించకుండా పనిచేయాలన్నారు. చిలమత్తూరు, గోరంట్ల, బుక్కపట్నం ఎంపిడిఓలో బియాండ్ ఎస్ఎల్ఎలో త్వరితగతిన పురోగతి సాధించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్‌కుమార్, హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, జిల్లా డిపిఓ విజయ్‌కుమార్, డిఎంఅండ్‌హెచ్ఓ ఎస్.వి.కృష్ణారెడ్డి, డిసిహెచ్ఎస్ డా.ఎం.టి.నాయక్, పట్టుపరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్ ఖాన్, సర్వేఅండ్‌ల్యాండ్ రికార్డ్స్ ఎడి రామకృష్ణ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, డ్వామా పిడి రామాంజినేయులు, సోషల్ వెల్ఫేర్ శివరంగ ప్రసాద్, ఎంపిఎంఐపి పిడి సుదర్శన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మిషన్ ఇంద్రధనస్సు పోస్టర్ల ఆవిష్కరణ

ఐదు సంవత్సరాల లోపు పిల్లలు, గర్భిణీలకు టీకాలతో రోగనిరోధక శక్తిని పెంపొందించాలన్న లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని చేపట్టినట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు. సోమవారం ఉదయం స్పందన కార్యక్రమం అనంతరం జిల్లా వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మిషన్ ఇంద్రధనస్సు పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ఆరోగ్య సంరక్షణ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్ళి గర్భవతులు, బాలింతలు, 5సంవత్సరాలలోపు పిల్లలను గుర్తించి వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించేలా

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

చర్యలు తీసుకోవాలన్నారు. ఆగస్టు 7వ తేది నుండి 12వ తేది వరకు, సెప్టెంబర్ 11వ తేది నుండి 16వ తేది వరకు, అక్టోబర్‌లో 09వ తేది నుండి 14వ తేది వరకు ఈ కార్యక్రమాన్ని మూడు విడతల్లో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.ఎస్.వి.కృష్ణారెడ్డి, ఇమ్యునైజేషన్ అధికారి డా.కృష్ణయ్య, డిసిహెచ్ఓ తిపేంద్రనాయక్, డిపిఎం కుళ్ళాయప్పనాయక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

చేనేత వ్యతిరేక విధానాలతోనే పరిశ్రమ కుదేలు

-ఇచ్చిన హామీలు ఏమయ్యాయి... - అధికారంలోకి వస్తా, చేనేతలను ఆదుకుంటా - గోనుగుంట్ల సూర్యనారాయణ

మాట్లాడుతున్న గోనుగుంట్ల

చేనేత విగ్రహానికి పూలమాలలు వేసిన గోనుగుంట్ల సూర్యనారాయణ

ధర్మవరం టౌన్; ఆగస్టు 7 ప్రభాతవార్త

ప్రభుత్వం అనుసరించిన చేనేత వ్యతిరేక విధానాలతోనే పరిశ్రమ కుదేలు అయ్యిందని మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ విమర్శించారు. ప్రపంచ చేనేత దినోత్సవం సందర్భంగా సోమవారం చేనేత విగ్రహానికి పూలమాలలు వేసి చేనేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు జగన్‌మోహన్‌రెడ్డి చేనేతలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వం చేనేత పరిశ్రమ అభివృద్ధికి చేసింది శూన్యమని ఆయన వాపోయారు. నేతన్న నేస్తం పేరుతో అమలు చేస్తున్న పథకం పాతదేనని, దాన్ని కొంత మార్పుచేసి అమలు చేస్తున్నట్లుతెలిపారు. గత ప్రభుత్వం ప్రతి చేనేత కార్మికునికీ ముడిసరుకు కొనుగోలుపై నెలకు రూ.2వేలు సబ్సిడీ ఇస్తుండగా ఈ ప్రభుత్వం సంవత్సరానికి రూ.24వేలు నేతన్న నేస్తం పేరుతో ఇస్తోందని తెలిపారు. ధర్మవరంలో దాదాపు 30వేల చేనేత మగ్గాలు ఉన్నాయని వాటిలో 20 శాతం మగ్గాలు మాత్రమే సొంత మగ్గాలుగా ఉన్నాయని, మిగిలిన 80 శాతం మంది కూలిమగ్గాలు కలిగిన కార్మికులకు నిబంధనల పేరుతో నేతన్న నేస్తం పథకం వర్తించలేదని ఆయన దుయ్యబట్టారు. చేనేత కార్మికులకు 45 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తామని ఇచ్చిన మాట జగన్ తప్పారని ఆయన ఆరోపించారు. ఉత్పత్తి అయిన చేనేత పట్టుచీరలకు అంతర్జాతీయ మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీ కూడా నెరవేర్చలేదని ఆయన వాపోయారు. ప్రత్యేక చేనేత బ్యాంకు, ప్రత్యేక కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసి ప్రతి చేనేత కుటుంబానికీ లక్ష రూపాయల వడ్డీలేని రుణాన్ని షూరిటీ లేకుండా ఇస్తామని జగన్ ఇచ్చిన హామీని తుంగలో తొక్కారని విమర్శిం చారు. చేనేత కుటుంబాలకు పూర్తిగా ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పిన మాట ఎక్కడ అమలులో ఉందని ఆయన ప్రశ్నించారు. కాగా నాలుగేళ్ళలో 6 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి చేనేతలకు మరింత భారం పెంచారని ఆయన ఆరోపించారు. తన హాయంలో ధర్మవరంకు మెగా చేనేత క్లస్టర్‌ను కేంద్రం ప్రభుత్వం నుండి అప్పటి ఎంపి నిమ్మల కిష్టప్ప సహకారంతో మంజూరు చేయించామని, అయితే ఈ ప్రభుత్వం దాన్ని పట్టించుకోకుండా వదిలేశారని ఆయన వాపోయారు. మెగా క్లస్టర్ వచ్చిఉంటే 30 వేల మంది చేనేత కార్మికులకు పని లభించేదని ఆయన తెలిపారు. తాను అధికారంలోకి రాగానే మెగా చేనేత క్లస్టర్‌ను తీసుకుని వస్తామని ఆయన బరోసా ఇచ్చారు.

గత టిడిపి పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.111 కోట్ల చేనేత రుణమాఫీ చేయగా ఒక్క ధర్మవరంలోనే 4128 మంది చేనేత కార్మికులకు చెందిన రూ.13.50 కోట్లు రుణమాపీ జరిగిందని తెలిపారు. 6వేల మందికి చేనేత పెన్షన్లను మంజూరు చేశామని తెలిపారు. చంద్రబాబు పాలనలో ప్రతి చేనేత కుటుంబానికీ 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. ధర్మవరంలో 10వేల మందికి 2 సెంట్ల ప్రకారం ఇళ్ళపట్టాలు ఇవ్వడంతో పాటు ఇంటినిర్మాణానికి రూ.2.50 లక్షల నిధులు ఇచ్చామన్నారు. ఈ ప్రభుత్వం కేవలం 1 సెంటు స్థలం మాత్రమే ఇచ్చిందని, ఇందులో నిర్మించే అతిచిన్న ఇంటిలో చేనేత మగ్గం ఏర్పాటుకు ఏవిధంగానూ సరిపోదన్నారు. ఇప్పుడు గృహ నిర్మాణవ్యయం విపరీతంగా పెరిగినప్పటికీ కేవలం రూ.1.80 లక్షలు మాత్రమే ఇస్తోందని ఆయన విమర్శించారు. కాగా గృహ నిర్మాణ సామాగ్రిని సైతం అధికారపార్టీ వారి దగ్గరే కొనాలన్న నిబంధన విధించడం శోచనీయమన్నారు. పునాదుల నిర్మాణం కూడా అధికారపార్టీ వారి ద్వారానే నిర్మించుకోవాలన్న నిబంధన విధించడం ధారుణమన్నారు. ఇల్లు నిర్మంచుకోలేని వారి ఇంటిపట్టాలను రద్దుచేస్తున్నట్లు తెలిసిందని తాను అధికారంలోకి రాగానే ఎవరి పట్టాను వారికే తిరిగి అందజేస్తామన్నారు. పేదలకు ఇచ్చిన ఇంటిపట్టాలను ఎవరూ కొనవద్దని ఆయన సూచించారు. అలా కొన్న ఇంటిపట్టాలను తిరిగి తీసుకుని ఒరిజినల్ లబ్దిదారులకు అప్పగించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఆదరణ పథకం ద్వారా 90 శాతం సబ్సిడీతో 6వేల మందికి చేనేత మగ్గాలను పంపిణీ చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అన్‌సీజన్‌లో రుణాలు లభించక చేనేత పరిశ్రమ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులు చేనేత వృత్తిని వదలి ఇతర పనులకు వెళుతున్నారని, అయితే ఆ పనులు చేయడం చేతకాక ఉపాధికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన వాపోయారు. ఇప్పటికైన ప్రభుత్వం చేనేత పరిశ్రమను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తాము అధికారంలోకి వస్తామని చేనేత పరిశ్రమను అన్ని విధాలా ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

చేనేతల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ప్రభుత్వం

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు - ఘనంగా 9వ జాతీయ చేనేత దినోత్సవం

ఆప్కో చేనేత స్టాల్‌ను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

పుట్టపర్తిరూరల్, ఆగస్టు 07, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి చేనేతల జీవితాల్లో వెలుగులు నింపుతోందని శ్రీసత్య సాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు కొనియాడారు. సోమవారం స్థానిక కలెక్టర్ స్పందన కార్యక్రమం అనంతరం కలెక్టరేట్‌లోని చేనేత, జౌళి సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో 9వ జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబుతో పాటు సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్‌లు ముఖ్య అతి థులుగా పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, మగ్గాలనే నమ్ముకొని జీవనోపాధిపొందుతున్న నేతన్నలను ఆదుకునేందుకు వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకం ద్వారా ప్రతి యేడాది రూ.24 వేల ఆర్థిక సాయంతో పాటు, చేనేత వృత్తిని ప్రోత్సహించేందుకు వివిధ సంక్షేమ పథకాలను, వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు ఆప్కోను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. నేతన్నలు తయారు చేసిన వస్త్రాలను ఆప్కో ద్వారా కొనుగోలు చేసి ప్రభుత్వం విక్రయిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాలుగా కార్మికులకు రాయితీలు ఇస్తోందని, మార్కెటింగ్ పరంగా జిల్లా యంత్రాంగం తరఫున చేనేతల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామన్నారు.

ఆకట్టుకున్న ఆప్కో ప్రదర్శన

జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఆప్కో చేనేత ఉత్పత్తుల ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వారు ఉత్పత్తి చేసి అమ్మకానికి సిద్ధంగా ఉంచిన పలురకాల సాంప్రదాయ నూలు, పట్టు వస్త్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి అభినందించారు. అంతకు మునుపు జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా చేనేత జౌలు శాఖ ఆధ్వర్యంలో పుట్టపర్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు చేనేత సంఘాల నాయకులు, కార్మికులు సాంప్రదాయ చేనేత వృత్తిని ప్రోత్సహిస్తూ ఆ రంగాన్ని బలోపేతం చేయవల సిందిగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత, జౌళిశాఖ అభివృద్ధి అధికారి రఘునాథ్ రెడ్డి, ఈశ్వ రయ్య, ఎస్‌హెచ్‌జిఎస్ మహిళా సంఘాల ప్రతి నిధులు, జిల్లా చేనేత, జౌళి శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

టిహెచ్ఆర్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించండి

ఐసిడిఎస్ ఆర్‌జెడి పద్మజ

శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), ఆగస్టు 07, ప్రభాతవార్త

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగాచేపట్టిన టేక్ హోం రేషన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఐసిడిఎస్ ఆర్.జె.డి పద్మజ అంగన్ వాడీ సిబ్బందికి సూచించారు. ఆమె గత రెండు రోజులుగా శ్రీసత్యసాయి జిల్లా నందు టిహెచ్ఆర్ పంపిణీ కార్యక్రమం మందకోడిగా సాగుతుండడం పట్ల సంబంధిత అధికారులతో మాట్లాడి జాప్యంకు గల కారణాలను ఆర్‌జెడితోపాటు విజయవాడ సెక్రెటరియేట్ అధికారిణి సింహాచలం విచ్చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ప్రభాతవార్త ఆర్‌జెడి పద్మజను స ంప్రదించగా ఆమె మాట్లాడుతూ, సాంకేతిక సమస్యలు తలెత్తడం కారణంగానే గత నాలుగురోజులుగా జిల్లా వ్యాప్తంగా 40 శాతం మాత్రమే పంపిణీ చేయగలిగామని సిబ ్బంది తెలియజేయడంతో ఆమె చొరవ తీసుకొని సంబంధిత టెక్నికల్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. దీంతో ప్రస్తుతం సమస్య పరిష్కారమై 96 శాతంకుపైగా పంపిణీ పూర్తి చేయడం జరిగిందని ఆమె తెలియజేశారు. అంగన్ వాడీ కేంద్రాల ద్వారా బాలింతలు, గర్భిణీలకు గతంలో విడతల వారీగా పౌష్టికాహారం అందించే వారమని, కానీ, ప్రభుత్వం వారి సమస్యలను గుర్తించి రక్తహీనత, మాతృ,శిశు మరణాలు నివారించాలన్న సదుద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 12 ప్రాజెక్టులకు గాను ఆరు మాసాల నుండి 1 సంవత్సరం పిల్లలు 13,653 మంది, 1 సంవత్సరం నుండి 3 సంవత్సరాలలోపు పిల్లలు 47,161 మంది, మూడు సంవత్సరాల నుండి 6 సంవత్సరాలలోపు పిల్లలు 47,168 మంది ఉన్నారన్నారు. అలాగే బాలింతలు, గర్భవతులు 33,783 మంది ఉన్నారని, వారందరికీ ప్రభుత్వం ప్రతి మాసంలోను వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం క్రింద సకాలంలో పౌష్టికాహారాన్ని అందిస్తోందన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ అంగన్‌వాడీ సొంత భవనాలు 1007, బాడుగలేని భవనాలు 589, బాడుగ భవనాలు 1,228 ఉన్నాయన్నారు. ఇందులో నాడు-నేడు క్రింద అనేక భవనాల మరమ్మత్తులు చేయించడం జరుగుతోందని, మున్సిపాలిటీ పరిధులలో దాదాపు 5 వేల నుండి రూ.6 వేలు బాడుగ చెల్లిస్తున్నామని, గ్రామీణ ప్రాంతాలలో రూ.2 వేల నుండి రూ.2500ల వరకు బాడుగ చెల్లించడం జరుగుతోందన్నారు. కానీ కొన్ని ప్రాంతాలలో ఒకే గదిలో సమీప మినీ సెంటర్లను మెర్జ్ చేయడం ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని తెలియజేశారు. అంతేకాకుండా అంగన్‌వాడీలలో అవినీతి జరుగుతున్నట్లు తెలిస్తే ప్రజలు సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు అయితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలియజేశారు.

రూ.40 లక్షలతో రహదారి నిర్మాణం

రోడ్డు నిర్మాణంకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

డి.హిరేహాళ్ ఆగస్టు 7 ప్రభాతవార్త : రహదారి నిర్మాణంకు వైసీపీ కన్వీనర్ వన్నూరుస్వామి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఉదయం ఆయన మండల కేంద్రమైన డి.హిరేహాళ్ జాతీయరహదారి సమీపంలో మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ బోజరాజు నాయక్, సర్పంచి లక్ష్మి, ఇతర నాయకులతో కలసి భూమిపూజ నిర్వహించి రహదారి పనులు ప్రారంభించారు. రూ.40 లక్షలతో ఈ రోడ్డు నిర్మాణం జాతీయ రహదారి నుండి ఎస్సీ కాలనీ సమీపంలోని మండల కేంద్రంకు చేరుకునే ప్రధానరహదారి వరకు సిసిరోడ్డును నిర్మించ నున్నట్లు అధికారులు, నాయకులు చెప్పారు. జాతీయ రహదారి నుండి అర కిలోమీటరుకు పైగా ఉన్న ఈ రోడ్డు నిర్మాణం కొంతమేర 5 మీటర్ల వెడెల్పు, మరి కొంతమేర 3.7 మీటర్లవెడెల్పుతో సిసిరోడ్డు నిర్మించ నున్నట్లు ఎంపీడీఓ భాస్కర్‌బాబు, ఇంజనీరు లక్ష్మినారాయణ తెలిపారు. ఈ రహదారికి కేటాయించిన నిధులు సరిపకపోతే పంచాయి నిధులునుండి కేటాయించడం జరుగుతుందని రవాణాకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండ పూర్తి స్థాయిలో నిర్మించడం జరుగుతుందని ఎంపీడీఓ తెలిపారు. ఈసందర్భంగా కన్వీనర్, మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ మాట్లాడుతూ గ్రామాల సర్వతోముఖాభివృద్ధి రాష్ట్ర సి.ఎం. జగనమోహన్‌రెడ్డితోనే సాధ్యమని గత పాలకులు చేయలేని పని మా నాయకుడు ఎమ్మెల్యే కాపురామచంద్రారెడ్డి చేసిచూపించారన్నారు. రాయదుర్గం నియోజగవర్గంలోని మారుమూల ప్రాంతల అభివృద్ధికి తమ నాయకుడు కాపు శ్రీకారంచుట్టి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి అంటే ఇది అని చూపించారని ప్రజలు ఇదిగుర్తించి అభివృద్ధికి అండగానిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశిల్దారు బసవకుమార్, ఈఓపీఆర్డీ బలరాంరావు, ఎస్.ఐ. రంగడుయాదవ్, సర్పంచిలు శ్రీనివాసులురెడ్డి, పరమేశ్వరప్ప, వైస్ సర్పంచి కరిడి మల్లికార్జున, ఎంపిటీసీ సుజి మహేష్, విద్యాకమిటీ ఛైర్మెన్ తొండ వెంటేశవులు, యాదవ సంఘం అధ్యక్షులు సురేష్‌యాదవ్, వైకాపా నాయకులు మైనార్టీ నాయకుడు రహంతుల్లా, సింగాడి జగదీష్, సింగాడి మంజునాథ్, మల్లికార్జున, ఎరిస్వామి, నల్లబండ్ల వంద్రప్ప, నాగయ్య, ఖాశీంపీరా, కృష్ణమూర్తి, హనుమంతరెడ్డి, వీరశేఖర్, వనూకనర్‌స్వామి, తదితరులు పాల్గొన్నారు.

స్వామివారికి నూతన ఆలయం

స్వామివారి నూతన ఆలయం

శెట్టూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త : మండలంలోని ములకలేడు గ్రామ పంచాయితీలో నేటి నుంచి ఈ మొహరం ఉత్సవాలను జరుపుకోవాలని గ్రామ పెద్దలు నిర్ణయించుకున్నారు. ఇందుకుగాను గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయంను సోమవారం గ్రామస్తులందరూ కలిసి ఈ ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ ఉత్సవాలకు, గ్రామంలోని యువకులు 40 అడుగుల భారీ పూలమాలలను, గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా వచ్చి దేవస్థానానికి వేయడం జరిగింది. హిందూ, ముస్లింల ఐక్యతకు మారుపేరైన మొహరం పండుగను, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని గ్రామ పెద్దలు గ్రామంలోని యువకులకు తెలియజేశారు.

గోవిందప్పకు ఉపాధ్యాయుడు చేయూత

- రూ.5వేల ఆర్థిక సాయం చేసిన బద్దేనాయక్

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

శెట్టూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త : మండలంలోని కైరేవు గ్రామానికి చెందిన హరిజన గోవింద అనారోగ్యంతో కళ్యాణదుర్గం ఆర్‌డిటి ఆసుపత్రిలో వైద్య చికిత్స చేయించగా మెరుగైన వైద్యంకోసం బత్తలపల్లి ఆసుపత్రికి వెళ్లాలని వైద్యులు సూచించారు. దీంతో ఆరు నెలల నుంచి బత్తలపల్లి ఆసుపత్రికి వైద్యచికిత్స కోసం తిరుగుతున్నారు. అయితే ఈ సారి ఆసుపత్రికి వెళ్లడానికి రవాణా ఖర్చులు లేక ఇంట్లోనే ఉంటూ బాధపడుతుండే వారు తన మిత్రులు, కైరేవు గ్రామంలోని యువకులు ఉపాధ్యాయుడు బద్దేనాయక్ గురించి గోవిందప్పకు తెలియజేయగా మాకొడికి పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయుడిని కలిసి తన కష్టాన్ని తెలియజేయగా స్పందించిన బద్యేనాయక్ తన వంతుగా 5వేలు అందజేశారు. దీతో గ్రామస ఉతలు, ఆ గ్రామ యువకులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

సబ్సిడి ఉలవలను సద్వినియోగం చేసుకోండి

- కంబదూరు మండలంలో ఏడి జాఫర్

కంబదూరు,ఆగస్టు 7,ప్రభాతవార్త: వేరుశెనగ పంటకు ప్రత్యామ్నాయంగా ఉలవలను ప్రభుత్వం 80 శాతం సబ్సిడితో అందజేస్తున్నట్లు కంబదూరు మండల వ్యవసాయ శాఖ అధికారి జాఫర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఖరీఫ్ సీజన్‌లో వేరుశెనగ పంటను విత్తిన రైతులు ఉలవల కోసం రైతు భరోసా కేంద్రాల వద్ద రైతుల పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ నెల 18 నుంచి ప్రభుత్వం ఉలవ విత్తనాలను సరఫరా చేస్తున్నట్లు ప్రకటించారు.ప్రధానంగా విత్తనాలు తీసుకోన్న రైతులు క్రాప్ పంట నమోదు చేయించుకోవాలని తెలియజేశారు.

గడప గడపకులో ఎమ్మెల్యే కాపుకు తిట్లు,చీత్కారాలు

మినీ మ్యానిఫెస్టో కరపత్రాలను అందిస్తున్న దృశ్యం

కణేకల్,ఆగస్టు 7,ప్రభాతవార్త: రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డికి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుండి తిట్లు,చీత్కారాలు ఎదురవుతున్నాయని రాయదుర్గం మహిళా నేత బండి భారతి ఆరోపించారు.మండల పరిధిలోని తుంబిగనూరు గ్రామంలో మహాశక్తి కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి టీడీపీ కార్యకర్తలతో బలవంతంగా ఫోటోలు దిగమనడం ఏంటని ఆమె ప్రశ్నించారు.ఫోటో దిగకపోతే సంక్షేమ పథకాలు కటేయమని అధికారులకు ఆదేశాలుఇవ్వడం భావ్యంకాదన్నారు.గ్రామాల్లో అభివృద్ధిచేయమని నిలదీసిన ప్రజలపై వైసీపీ నాయకులు దౌర్జన్యం చేయడం సరైన పద్ధతి కావని ఆమె హెచ్చరించారు.మహాశక్తి పథకం ద్వారా గ్రామాల్లో పర్యటిస్తున్న టీడీపీని ప్రజలు అదరిస్తున్నారన్నారు.గ్రామాల్లో పలువురు మహిళలు సంక్షేమ పథకాలు సక్రమంగఅందడంలేదని తమతో భాదనువ్యక్తం చేశారన్నారు. మహిళలు అంతాకలసికట్టుగా రాబోయేఎన్నికల్లో వైసీపీనిచిత్తుగా ఓడిస్తామని ఈ సందర్భంగా బండి భారతి హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లాలేప్ప,క్లస్టర్ ఇంచార్జ్‌లు ఆనంద్ రాజు,మారుతి,యూనిట్ ఇంచార్జ్ జయశీల రెడ్డి,కౌన్సిలర్లు కురుబ ప్రశాంతి,బుల్లోరి జ్యోతి,సుమలత, ఉమ, సుశీ,యాలపుల వెంకటేషులు,ముక్కన్న,మహేష్, వన్నూరుస్వామి గౌడ్,తెలుగుయువత బాయినేని నవీన్,బట్టి తిప్పేస్వామి, దాసరి సత్తి,ప్రహ్లాద,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

ఎంపికైన జట్టుతో అనిల్‌కుమార్, తదితరులు

హిందూపురం టౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త : శ్రీసత్యసాయి జిల్లా సబ్ జూనియర్స్ అండర్-14 ఫుట్‌బాల్ జట్టు ఆదివారం ఎంపికైంది. స్థానిక ఎంజిఎం క్రీడామైదానంలో ఎంపిక చేశారు. ఈ ఎంపికకు జిల్లా వ్యాప్తంగా 15 ఫుట్‌బాల్ క్లబ్‌ల నుండి 80 మంది బాలురు, 40 మంది బాలికలు పాల్గొనగా వీరిలో ప్రతిభ కనబరిచి 25 మంది బాలురు, 25 మంది బాలికలు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు కడపలో జరిగే జోనల్‌స్థాయి పోటీల్లో సత్యసాయి జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహించనున్నట్లు సత్యసాయి జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు జెవి అనిల్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కోశాధికారి శేఖర్, కార్యదర్శి మహమ్మద్‌సలీం, అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చేనేత దినోత్సవం

చేనేత దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త : జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని వీవర్స్ కాలనీలో సోమవారం బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా చేనేత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ భారతప్రధాని నరేంద్రమోడి చేనేతలను దృష్టిలో వుంచుకుని స్వదేశీ వస్తువులే వాడాలని పిలుపునిచ్చారన్నారు. చేనేతల అభివృద్ధి కోసం బిజెపి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రమేష్‌రెడ్డి, చలపతి, మేడికుర్తి హరి, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎపిటిఎఫ్ నాయకులు

హిందూపురం టౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త : బదిలీ, పదోన్నతిపై వెళుతున్న ఉపాధ్యాయులపై సోమవారం ఎంజిఎం పాఠశాలలో ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మండలానికి బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికి సన్మానించారు. ఎపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి అంజనమూర్తి ఆధ్వర్యంలో చేపడుతున్న ఉద్యమాలకు ఆకర్షితులైన పలువురు ఉపాధ్యాయులు ఎపిటిఎఫ్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, నాయకులు గురురాజారావు, నరసింహారెడ్డి, శివన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు తగిలి వ్యక్తి మృతి

మృతి చెందిన విష్ణువర్ధన్‌రెడ్డి

చిలమత్తూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త : మండలంలోని బలిజిపల్లి గ్రామంలో విద్యుత్ తీగలు తగిలి విష్ణువర్ధన్‌రెడ్డి (35) అనే వ్యక్తి మృతి చెందాడు. గ్రామంలో సోమవారం ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగలడంతో విష్ణువర్ధన్‌రెడ్డి మృతి చెందాడు. సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

చిన్మయ విద్యార్థుల ప్రతిభ

హిందూపురం టౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త : పట్టణంలోని ఎంజిఎం క్రీడామైదానంలో ఆదివారం జరిగిన ఫుట్‌బాల్ అండర్-14 పోటీల్లో అదేవిధంగా స్పార్టన్ చెస్ అకాడమి నిర్వహించిన అండర్-16 బాలికల చెస్ ఛాంపియన్‌షిప్‌లో చిన్మయ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఆయా క్రీడాలకు ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ భీమరాజు, ప్రిన్సిపాల్ నాగజ్యోతిలు ప్రత్యేకంగా అభినందించారు.

గద్దర్‌కు ప్రజాసంఘాల నివాళి

గద్దర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త : ప్రజాగాయకుడు గద్దర్ ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందడంపై సోమవారం హిందూపురం పట్టణంలోని పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాగాయకుడు గద్దర్ మృతి బాధాకరమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైఫ్‌వర్క్ చారిటబుల్‌ట్రస్ట్ నిర్వాహకులు ఉదయ్‌కుమార్, బాలాజీమనోహర్, ఎస్‌డిజిఎస్ కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర, గంగిరెడ్డి, కృష్ణానాయక్, తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతుకు ఎకరాకు పదివేలు ఇవ్వాలి

వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

కణేకల్,ఆగస్టు 7,ప్రభాతవార్త: రాష్ట్రంలో కౌలు రైతులకు సాగు కింద తక్షణమే ఎకరాకు 10 వేలు ఎంలాంటి షరతులు లేకుండా అందించాలని సిపిఐ పార్టీ అనుబంధ ఏపీ రైతు సంఘం ఆద్వర్యంలో కణేకల్ తహశీల్దార్‌కు మండల సిపిఐ కార్యదర్శి గౌస్ పీరా,ఏపీ రైతు సంఘం రాయదుర్గం తాలూకా కార్యదర్శి ముల్లా శర్మాష్ వలి సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా వారు పాత్రికేయులతో మాట్టాడుతూ 60 ఏళ్లు దాటిన ప్రతి రైతుకు ప్రత్యేక పెన్షన్ కింద 5 వేలే దూశానికి వెన్నముక వంటి రైతులకు పింఛన్ ఇచ్చి ఆదుకోవాలి.రైతు పండించిన పంటను ప్రభుత్వమూ గిట్టుబాట ధర కల్పించాలని,దళారి వ్యవస్థ పెత్తానాలు సాగకుండా చేయాలి.పంటను ఏర్రాష్ట్రనికైన అమ్ముకోనే దిశగా అనుమతులు ఇవ్వాలి.లేని పక్కంలో అన్ని పార్టీలను కలుపుకోని,రైతు సంఘాలతో డిమాండ్ల సాధనకు పోరాటం చేస్తామన్నారు.కౌలు రైతులు వర్షాల కారణంగా పంటలు నష్టపోతే,నేరుగా వీరి ఖాతాలకే పంటనష్ట పరిహారం జమ చేయాలి.ఎకరాకు 25 వేల రూపాయలు,గుర్తింపు కార్డులను ఇవ్వలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎస్.బషీర్,కణేకల్ పట్టణ ఇంచార్జ్ ఎమ్మెస్ భాషా,రైతులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

గోడ కూలీ ముగ్గురికి తీవ్ర గాయాలు

కంబదూరు,ఆగస్టు 7,ప్రభాతవార్త: మండల కేంద్రంలోని కోట వీధిలో గోడ కూలీ ముగ్గురికి తీవ్ర గాయాలైనాయి.వివరాల్లోకి వెళితే కోట కాలనీ కి చెందిన వన్నూరుస్వామి (42),వారి పిల్లలతో కలసి మరుగుదోడ్డి నిర్మిణం పనులు చేపడుతున్న క్రమంలో సమాపంలోని గోడ కూలడంతో పూజిత (18) లనే అమ్మాయికి పూర్తిగా కాలు విరిగిపోగా,నందకుమార్, వన్నూరుస్వామికి తలకు తీవ్ర గాయాలయ్యాయి.హుటాహుటిన కుటుంబ సభ్యులు అంబులెన్స్ ద్వారా కళ్యాణదుర్గం అసుపత్రికి తరలించి చికిత్స అందించగా మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు తెలుసుస్తుంది.

ఈ నెల 9న కంబదూరు మండలంలో పర్యటించనున్న మంత్రి ఉషా శ్రీ చరణ్

కంబదూరు,ఆగస్టు 7,ప్రభాతవార్త: మండలంలో ఈ నెల 9న మంత్రి ఉషా శ్రీ చరణ్ పర్యటిస్తున్నట్లు వైసీపీ పార్టీ వర్గాలు వెల్లడించాయి.ఓబుగాని పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన తిమ్మాపురం గ్రామ సచివాలయం-2 కార్యాలయాన్ని బుధవారం ప్రారంభిస్తున్నట్లు ఆ గ్రామ సర్పంచ్ సంధ్యా హరినాథ్,తిమ్మాపురం గ్రామ ఎంపిటిసి-2 మేటి విద్యావతి బసప్ప సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంత్రి హాజరుకానున్నారని తెలిపారు.

కార్మికుల ప్రాణాలకు రక్షణ ఏదీ..

- తూతూ మంత్రంగా పరిహారం - ఆందోళనలో కార్మికుల కుటుంబాలు

బొమ్మనహాళ , ఆగస్టు 7 ప్రభాతవార్త : మండల పరిధిలోని అరెసముద్రం రెవెన్యూ పరిధిలోగల జిందాల్‌పరన్ ఓర్ కర్మాగారంలో ప్రతి నెలా ఒకరిద్దరు కార్మికులు విధులు నిర్వర్తిస్తూ ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోతున్నారు. కార్మికుల కుటుంబాలకు కర్మాగారం యాజమాన్యం తూతూ మంత్రంగా పరిహారం చెల్లిస్తూ కార్మికులచట్టం ప్రకారం వారికి రావాల్సిన ప్రమాద భీమా, పిఎఫ్‌లు అందడం లేదని చనిపోయిన కుటుంబ సభ్యులకు కర్మాగారంలో కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలనిచట్టాలు ఉన్నా అవి అమలుకు నోచుకోవడం లేదని, మృతి చెందిన కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తంచేశారు. కర్మాగారంలో పని చేస్తున్న సమయంలో వారికి కల్పించాల్సిన భద్రత, రక్షణ, వైద్యం అరకొరగా ఉన్నందునే తరచూ ప్రమాదాలు జరిగి కార్మికుల ప్రాణాలు గాల్లోకలిసిపోతున్నాయని వారుతెలిపారు. కర్మాగారంలో ప్రమాదం జరిగిన తీరు పోలీసులకు ఫిర్యాదు చేసిన తీరు చికిత్స విధానం వేరువేరుగా ఉందని, పొంతనలేని ఫిర్యాదులు చేయడం వల్ల కార్మికులందరికీ ప్రమాద భీమా లేనందున ఇలాంటి దుస్థితి ఏర్పడిందని వారు అన్నారు. కార్మికుల చట్టప్రకారం కర్మాగారాన్ని తనిఖీ చేయాల్సిన అధికారులు కర్మాగారానికి రాకపోవడం, అధికారులు వచ్చినా కర్మాగారం యజమానులకు లోపాయికార ఒప్పందాలు కుదుర్చుకుని కార్మికుల కుటుంబాలకు అన్యాయం చేస్తున్నారని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా కర్మాగారాలను పరిశీలించాల్సిన అధికారులు లేబర్ ఇన్స్‌పెక్టర్, జోనల్ అధికారులు కర్మాగారాన్ని తనిఖీ చేయాలని మీడియా ద్వారా వారు విజ్ఞప్తి చేశారు.

ఈ నెల 17లోపు మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే చలో విజయవాడ...

-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఇంతియాజ్

కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్న మున్సిపల్, సిపిఐ, సిఐటియు నాయకులు, కార్మికులు

పుట్టపర్తిటౌన్, ఆగస్టు 07, ప్రభాత వార్త : మున్సిపల్ కార్మికుల సమస్యలు ఈ నెల 17 లోపు ప్రభుత్వం పరిష్కరించకుంటే చలో విజయవాడ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఇంతియాజ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్‌లు హెచ్చరించారు. సోమవారం సిఐటియు పిలుపుమమేరకు రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు చలో కలెక్టరేట్ ధర్నాలో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా కలెక్టరేట్ ముట్టడి జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికులకు ఉద్యోగభద్రత కల్పించాలని, ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్‌అలవెన్స్‌లు ఇవ్వాలని, క్లాప్ ఆటోడ్రైవర్లకు కనీస వేతనం రూ.18,500 ఇవ్వాలని, క్యాజువల్ సెలవులు ఇవ్వాలని, కోవిడ్‌లో పని చేసిన కార్మికులను ఆప్కాన్‌లో చేర్చి వారి కుటుంబాలకు ఉపాధికల్పించాలని, రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్‌చేశారు. అనంతరం జిల్లాకలెక్టర్ అరుణ్ బాబుకు నాయకులు వినతిపత్రం అందజేశారు. అందుకు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ తన పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని, మిగిలిన సమస్యలను ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లాకోశాధికారి సాంబశివ,నాయకులు నరసింహులు, పైపల్లి గంగాధర్, పెడపల్లి బాబు, మున్సిపల్ నాయకులు మల్లికార్జున, నాగార్జున, రామయ్య, శివ, ఆది, గణేష్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ యూనియన్ కార్యదర్శి అరెస్ట్ : మున్సిపల్ వర్కర్ల యూనియన్ జిల్లాకార్యదర్శి లక్ష్మినారాయణను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. సోమవారం అమడగూరు నుండి ధర్నాలో పాల్గొనడానికి బయలుదేరిన ఆయనను పోలీసులు అరెస్ట్‌చేసి సాయంత్రం వరకు అక్కడి పోలీస్ స్టేషన్‌లో అదుపులోకి ఉంచుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మినారాయణ మాట్లాడుతూ, అక్రమ అరెస్ట్‌లు చేసినంత మాత్రనా ఉద్యమాలు ఆగవన్నారు.

'మిషన్ ఇంద్రధనస్సు' ప్రారంభించిన డిఎంహెచ్‌ఓ, మున్సిపల్ ఛైర్మన్

శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), ఆగస్టు 07, ప్రభాతవార్త

మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం ప్రారంభిస్తున్న దృశ్యం

మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం సందర్భంగా అర్బన్ ఆరోగ్య కేంద్రం ఎనుములపల్లి నందు 6వ సచివాలయంలో సోమవారం జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి ఎస్.వి. కృష్ణారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ ఓబుళపతిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా గర్భవతులకు 5 సంవత్సరాలలోపు పిల్లలకు ఇచ్చు వ్యాధి నిరోధక టీకాల గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా సకాలంలో వేయించుకోలేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐకార్యక్రమం ఆగస్టు నెల 7వ తేది నుండి 12 వరకు సెప్టెంబర్ 11నుండి 16వరకు, అక్టోబర్‌నెలలో 09నుండి 14వరకు జరుగుతుందన్నారు. ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.ఫణింద్ర సాయి, సూపర్‌వైజర్ గోపి, ఆరోగ్య కార్యకర్తలు ఆజీజ్‌ఖాన్, పరిమల, సుహాసిని, వీరచిన్నమ్మ, అమృత, ఆశా కార్యకర్తలు ముత్యాలమ్మ, శంకరమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.

ఎటువంటి నిర్మాణాలు చేపట్టము

- ఎమ్మెల్యే శంకర నారాయణ

రొద్దం,ఆగస్టు 7,ప్రభాతవార్త: బస్టాండ్ ఆవరణంలో గది నిర్మాణానికై నిన్నటి రోజున వివాదం చేసుకోన్న సంఘటన విధితమే.ఈ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పెద్ద గువ్వలపల్లిలో పూర్తి చేసుకోని తిరిగి వస్తుండగా రొద్దం గ్రామస్తులు రొద్దం బస్టాండ్ ఆవరణంలో ఎమ్మెల్యేను కలసి విషయం తెలియజేయగా ఇక్కడ ఎటువంటి నిర్మాణాలు చేపట్టమని కొత్తగా గదులు నిర్మించుకోవాలంటే వేరొక చోట నిర్మిస్తామని గ్రామస్తులకు తెలియజేశారు.మునుముందు ఇలాంటి సంఘటనలు గ్రామంలో పునరావృతం కాకుండా చూడాలని ఎమ్మెల్యేకు చెప్పడంతో సానుకూలంగా స్పందించి ఏమైన సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలన్నారు.ఈ సందర్భంగా యువకులు గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

స్పందన పిటిషన్లు పునరావృతం కాకుండా చూడండి

-జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

స్పందన కార్యక్రమంలో పిటిషన్లను స్వీకరిస్తున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి, ఆగస్టు 07, ప్రభాతవార్త : ప్రజలు ఎంతో విశ్వాసంతో స్పందన కార్యక్రమంలో అందించి పిటిషన్లకు నాణ్యమైన పరిష్కారం చూపించి పిటిషన్లు పునరావృతంకాకుండా చూడాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి. మాధవ రెడ్డి సంబంధిత పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం ఎస్‌పి కార్యాలయం నందు నిర్వహించిన స్పందన కార్యక్రమం నందు ఎస్‌పి పాల్గొని జిల్లా నలుమూలల నుండి విచ్చేసి వివిధ ప్రాంతాల ప్రజలతో 63 పిటిషన్లను స్వీకరించారు. ఈ సందర్భంగా పిటిషన్లను ఎస్‌పి స్వయంగామాట్లాడి వారియొక్క సమస్యలను సావధానంగా విని మొదటి ప్రాధాన్యతగా సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వృద్ధులు, వికలాంగులు, నడవలేని స్థితిలో ఉన్నవారివద్దకు ఎస్‌పినే స్వయంగావెళ్ళి సమస్యలనుఅడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌పితోపాటు అదనపుఎస్‌పి ఎన్.విష్ణు, లీగల్‌అడ్వైజర్ సాయినాథ్‌రెడ్డి, ఇతర పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

నిడిగల్లు అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

తాడిమర్రి, ఆగస్టు 7 ప్రభాతవార్త : ప్రభుత్వ నిర్దేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలనను చేస్తున్నట్లు రీజనల్ విజిలెన్స్ అధికారి రామారావు, డిసిడిఓ విజయ లక్ష్మిలు తెలిపారు. సోమవారం నిడిగల్లు గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి కేంద్రం పనితీరును విద్యార్థుల తల్లిదండ్రులతో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు పట్టిక, ప్రభుత్వ పథకాల ప్రదర్శన, వాటి వివరాలను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రం చుట్టుపరిసరాల పరిశుభ్రతను పరిశీలించి తగు సూచనలను అందించారు. అందుబాటులో ఉన్న బియ్యం, బాలామృతం, ఇతరాత్ర నిత్యావసరాల సరుకుల నిల్వలను రికార్డులతో సరిసమానంగా ఉన్నట్లు పరిశీలనలో తేలిందన్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి పిల్లలను వచ్చేటట్లు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. జిల్లా రీజనల్ విజిలెన్స్ అండ్‌ఎన్ ఫోర్స్ మెంట్ అధికారి ఈశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ తనిఖీలు జరుగుతున్నాయన్నారు.

విద్యార్థులు విద్యాసామాగ్రి పంపిణీ

విద్యార్థులకు విద్యాసామాగ్రిని పంపిణీ చేస్తున్న దృశ్యం

పుట్టపర్తిరూరల్, ఆగస్టు 07, ప్రభాత వార్త : ప్రముఖ సేవా సంస్థ ఖిద్మత్ ఎ ఖల్క్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుక్కపట్నం మండలం జానకం పల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకు పో

03ATP07_03ATP07.qxd 07-08-2023 PM 11:09 Page 1

ఫేక్ డాక్యుమెంట్లను పరిశీలించి న్యాయం చేయండి

అనంతపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త

అనంతపురం నగర పాలక సంస్థ పరిధిలోని ఆదర్శనగర్‌లో 12వ వార్డు, 32వ డివిజన్, సచివాలయం నెంబర్ 46 వెనుక భాగమున ఉన్న దాదాపు 12 కోట్లు విలువ గల స్థలం మున్సిపల్ సర్వేయర్‌తో సమగ్ర విచారణ చేయించి సర్వే రిపోర్టును క్షుణ్ణంగా పరిశీలించి మున్సిపల్ అధికారులు వెంనటే గుర్తించి ఫేక్ డాక్యుమెంట్, ఫేక్ పర్మిషన్‌ను సమగ్ర విచారణ జరిపించి వెంటనే రద్దు పరుస్తూ సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని 32వ డివిజన్‌కార్పోరేటర్ కె.కమల్‌భూషణ్, 32వ డివిజన్ సిటీ జనరల్ సెక్రెటరీ టి.సతీష్, శ్రీనివాస్‌రెడ్డి, రియాజ్‌లు కమిషనర్‌ను కోరారు. సోమవారం వారు పై స్థలం గురించి కమిషనర్‌కు విన్నవించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ.. నగర పాలక సం స్థ పరిధిలోని ఆదర్శనగర్‌లో 12వ వార్డు, 32వ వార్డు డివిజన్, సచివాల యం నెం.46 వెనుక భాగమున ఉన్న దాదాపు 12 కోట్లు విలువ గల స్థలం సర్వే నెంబర్ 272లో వి.14.45 సెంట్లు పైకి 43 సెంట్లు ఆదర్శనగర్ ఎక్సెస్ ఓపెన్ సైట్. ఇతర లే ఔట్ ద్వారా సర్దుకొని వచ్చిన ఎక్సెస్ ఓపెన్ ల్యాండ్‌గా గతంలో మున్సిపల్ అధికారులు, మున్సిపల్ అజెండాలో 2011లో తీర్మా ణం అయింది. తీర్మానం నెంబర్ జిఓ.నెం. సిఆర్.నెం.77, ఈ స్థల వివాదం గురించి గతంలో భూదేవి లక్ష్మిదేవమ్మ నుంచి విక్రయించుకొన్న లక్ష్మిరెడ్డి నారాయణరెడ్డి 1984లో వీరు ఇరువురు కలిసి 4 ఎకరములు అప్రూవల్ లేఔట్ వేయడం జరిగింది. దీనికి ఎల్‌పి నెంబర్ 299/83 -సిగా మున్సిపల్ అధికారులు నిర్ధారించారు. సం.నె. 272లో నాలుగు ఎకరములు ప్లాట్లు, రో డ్డుకు పోను మున్సిపాలిటీకి వి. 40 సెంట్లు మున్సిపాలిటీకి గిఫ్ట్‌గా స్వాదీ నపరిచారు. ఓబిరెడ్డి, లక్ష్మి రెడ్డి, నారాయణరెడ్డి వీరు కలిసి ఎక్సెస్ ఓపెన్ సైట్ ఇతర లే అవుట్ నుంచి వచ్చిన భూమిని ఈ 4 ఎకరములకు సంబంధి ంచిన భూ మిని అని గుర్తిం చడం జరిగి ంది. డాక్యు మెంట్ లింక్‌గా 973 2/1984గా రా ప్తాడు మండలం ప్రసన్నాయ నపల్లి పొలం పం చాయితీగా ఫేక్ డాక్యుమెంట్ ఎసి.43 సెంట్స్‌ను 2015/2008 ఫేక్ డాక్యు మెంట్ సృష్టిం చి మున్సి పల్ సర్వే రిపోర్టు లేకున్నా మున్సి పాలిటీలో ఎల్ ఆర్‌యస్ సృష్టించడం జరిగింది. అహుడా ఫేక్ పర్మిషన్ పొంది భూమిలో నిర్మాణం కొరకు వం దలాది జనాలని తరలించి దౌర్జన్యంగా అక్రమంగా నిర్మాణం చేయడనికి ప్రయత్నం చేస్తున్నారు. దానిని స్థానిక కార్పోరేటర్, వైఎస్ఆర్ నాయకులు, స్థానిక ప్రజలు అడ్డుకోవడం జరిగింది. ముఖ్యంగా మున్సిపల్ సర్వే యర్‌తో సమగ్రంగా సర్వేచేయించి సర్వే రిపోర్టును క్షుణ్ణంగా పరిశీలించ వలసినదిగా మనవి. ఈ సమస్యను మున్సిపల్ అధికారులు వెంటనే గుర్తించి వారి ఫేక్ డాక్యుమెంట్, ఫేక్ పర్మిషన్‌ను సమగ్ర విచారణ జరిపించి వెంటనే రద్దు పరుస్తూ సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాల్సినదిగా కోరుతున్నామన్నారు.

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ప్రణాళిక ప్రకారం టిడిపి కార్యకర్తలపై దాడి

- గాయపడిన కార్యకర్తలను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

అనంతపురం అర్బన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

ప్రణాళిక ప్రకారం టిడిపి కార్యకర్తలపై దాడులు చేశారని, పుంగ నూరు దాడి ఘటనలో గాయపడిన కార్యకర్తలను మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పరామర్శించారు. సోమ వారం మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి, కాలువ శ్రీనివాసులు, చంద్రగిరి ఇన్‌చార్జ్ పులిపర్తి నా నితో కలిసి పుంగనూరు దాడి ఘటనలో గాయ పడిన కార్యకర్తలను పరా మర్శిం చారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ రిటిష్‌రెడ్డి వ్యవహరించిన తీరు ను దుయ్య బట్టారు. పోలీసులు ప్రజా స్వామ్య బద్ధంగా తమ విధులను నిర్వహి ంచాల న్నారు. మంచి పెద్దిరెడ్డి చెప్పినట్లు వ్యవహరించడం ప్రజా స్వామ్య వ్యవస్థకు సిగ్గుచేటన్నారు. టీడీపీ కార్యకర్తలను రెచ్చగొట్టి, వారిపై దాడులు చేశారని, టిడిపి ప్రభుత్వం ఆనాడు తలుచుకుని ఉంటే ప్రస్తుత ముఖ్యమంత్రి ఓ దార్పు యాత్రలు చేసేవాడా అన్నారు. మాజీ ముఖ్యమంత్రికి రక్షణ కల్పిం చలేని ప్రభుత్వం, ఇక సామాన్య ప్రజలకు ఎటువంటి రక్షణ కల్పిస్తుం దన్నారు. దాడి చేసిన వైసీపీ వారిని వది లిపెట్టి, తిరిగి టిడిపి వారి పైనే అక్రమ కేసులు బనాయించడం ఎంత వరకు సబబు అన్నారు. చర్యకు ప్రతి చర్యలు ఉంటాయని, ప్రతి అంశాన్ని గుర్తుంచుకుటామని, వైసీపీ నాయకులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ టిడిపి నాయకులు కూచి హరి, దళవాయి వెంకటనారాయణ, గోపాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులను పరామర్శిస్తున్న ప్రభాకర్ చౌదరి

మాట్లాడుతున్న ప్రభాకర్ చౌదరి

పి.యాలేరులో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం

ఆత్మకూరు ఆగష్టు 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని పి.యాలేరు గ్రామంలో సోమవారం తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు తెదేపా మండల కన్వీనర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో భవి ష్య త్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలో తెదేపా నాయకుల కు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రజా సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ప్రకటించిన వాగ్దానాలను మహిళ లకు, ప్రజలకు వివరించారు.తెలుగింటి ఆడపడుచులకు భరోసానిస్తూ మహాశక్తి పేరుతో ఆడబిడ్డ నిధి పథకం ద్వారా 18సం,లు నిండిన మహిళలకు ప్రతి నెల 1500 రూపాయలు,తల్లికి వందనం ద్వారా ప్రతి ఇంట్లో పిల్లకు ఎంత మంది చదువుతున్న వారం దరికీ ప్రతీ యేటా 15 వేల రూపా యలు,దీపం పథకం ద్వారా యేటా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచి త బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుందని మహిళలకు తెలియ పరి చారు.రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అన్నదాత పథకం ద్వారా రైతులకు ప్రతియేటా రూ,20 వేలు ఆర్థిక సహాయం, యు వగళం నిధి ద్వారా నిరుద్యోగ యువతకు ప్రతినెల రూ,3 వేల రూపాయ లు, నిరుద్యోగం రూపమాపడానికి రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాలు, ఇంటింటికి ఉచిత రక్షిత మంచినీటి కనెక్షన్,బీసీలకు రక్షణ చట్టం,పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పూర్ టూ రిచ్ వంటి పథకాల గురించి ప్ర జలకు వివరించారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకుపై భారం మోపుతూ పాలన చేస్తుంది త ప్ప ప్రజా సంక్షేమం ,అభివృద్ధి ఎక్కడ లేదని ప్ర జలకు తెలియజేశారు.రాష్ట్రంలో ఆర్థిక వనరుల ను సృష్టించడం,ఉపాధి కల్పించడం ద్వారా సంక్షేమ ం అందించటం ఒక్క చంద్రబాబు నాయుడకే సా ధ్యమని కొనియాడారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్ని క లు వచ్చిన తెలుగుదేశం పార్టీని గెలించ డానికి ప్ర జలు సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వాల్మీకి సాధికార అధ్యక్షులు కందు ల ఓబుళపతి, రాష్ట్ర మహిళా కార్యదర్శి లక్ష్మి దేవి, మహిళా కార్యదర్శి రామసుబ్బమ్మ,మహి అధి కార ప్రతినిధి పెద్దలక్ష్మక్క,మాజీ ఎంపిపి మారెక్క, అనంతపురం మాజీ ఎంపిపి మాధవి, మండల తెలుగు మహిళ అధ్యక్షులు బోయ చెన్నమ్మ, రామాంజి న మ్మ,ఎస్టీ సెల్ పార్లమెంట అధ్యక్షులు వెంకటేసు, బీసీ సెల్ ఉపాధ్యక్షులు రా జారమేష్,నాయీబ్రహ్మణ సాధికార ప్రతినిధి మంగలి ఆనంద్,రాష్ట్ర విశ్వ బ్రహ్మణ సాధికార కమిటీ కన్వీనర్ సూర్య నారాయణ, మండల టిడిపి మ హిళా కార్యదర్శి కురుబ చిట్టెమ్మ, పి,యాలేరు తెదేపానాయకులు లోక నా థ్‌రెడ్డి, సాయినాథ్‌రెడ్డి, రవితేజరెడ్డి, జయ శీలరెడ్డి, చెన్నప్ప,నేసే శ్రీనివాసు లు,బొమ్మయ్య, బాబా,సుధాకర్,రవి, హరిజన నాగేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న తెదేపా నాయకులు

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి

నార్పల రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త

విద్యార్థులకు నాణ్యమైన. భోజనం అందించాలని రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలోని సుల్తాన్‌పేట, ఉయ్యాలకుంట అంగన్‌వాడి కేంద్రాలు, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, కస్తూరిబా బాలుర పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. అదేవిధంగా చౌడమ్మకట్టవీధిలోని రేషన్ దుకాణా లను తనిఖీ చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయ ంలో అధికా రులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావ్యవస్థ మెరుగు పర్చడానికి పేదలకు కార్పోరేట్ స్థాయిలో విద్య అందించేందుకు అనేక పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు రుచికరమైన భోజ నం అందించాలన్నారు. సంబంధిత శాఖ సిబ్బంది మోసాలకు తావు లేకుండా అంకితభా వంతో పనిచేయాలన్నారు. విధి నిర్వహణలో అక్రమాలకు పాల్ప డితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కస్తూరిబా పాఠశాల లో విద్యా ర్థులకు ఉదయం అల్పాహారం నచ్చ కపోతే మార్చాలని సంబంధిత అధికా రులను ఆదేశించారు. ఉయ్యాలకుంట అంగన్‌వాడి కేంద్రానికి వచ్చిన గర్భవ తులను ఆయన ఆశీర్వదించారు. మండల పరిషత్ కార్యాలయంలో మధ్యా హ్నం భోజనం విరామ సమ యంలో రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ విజయ ప్రతాప్‌రెడ్డిని మాజీ మార్కెట్ యార్డుచైర్మన్ నార్పల సత్య నారాయ ణరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగు చ్చాన్ని అందచేశారు. ఈ కార య్రక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జిల్లా విద్యాశాఖ అధికారి సాయిరాం, డిప్యూటి విద్యాశాఖా ధికారి పద్మప్రియ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ధర్మరాజుశాఖ అధికారి శోభారాణి, పౌరసరఫరాలశాఖ ఇన్‌చార్జ్ డిఎం నీలిమయ్య, శింగనమల సిడిపిఒ ఉమాశంకరమ మ్మ, నార్పల సిడిపిఒ భారతి, ఇన్‌చార్జ్ తహశీల్దార్ సురే ష్‌బా బు, ఎంపిడిఒ దివాకర్, మండల విద్యాశాఖాధికారి కృష్ణయ్య, నారపు రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, సిఎల్‌టిటి రాజశేఖర్, గ్రామ రెవెన్యూ అధికారు లు, అంగన్‌వాడి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భోజనాన్ని తనిఖీ చేస్తున్న ఫుడ్ కమీషన్ చైర్మన్

ఫుడ్ కమీషన్ చైర్మన్‌కు పుష్ప గుచ్చా న్ని అందచేస్తున్న సత్యనారాయణరెడి

ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు పంపిణీ

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

జిల్లాలో ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో తక్కువ వర్షపాతం నమోదు అయిన మండలాల్లో ప్రధాన పంట అయిన వేరుశనగ సాగుకాని 26 మండలాల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు కొరకు వ్యవసాయ కమీషనర్ మార్గదర్శకాలు జారీ చేశారని త్వరలో 80 శాతం సబ్సిడీపై ప్రత్యామ్నాయ పంటల విత్త నా లు పంపిణీ చేపడతామని వ్యవసాయశాఖ జిల్లా అధికారి ఉమామహే శ్వ రమ్మ తెలిపారు. 1218 క్వింటాళ్ల పెసలు, 11684 క్వింటాళ్ల ఉలవలు, 83 6 క్వింటాళ్లు అలసందలు, 516 క్వింటాళ్లు కొర్రలు జిల్లాకు కేటాయించా రని ఈ సీజన్‌లో ఎవరైతే పంటలు వేయలేదో ప్రత్యామ్నాయ పంటల సాగు చేసే ఆస్తే కలిగిన రైతులకు రైతు భరోసా కేంద్రాల సిబ్బంది గ్రామ రెవెన్యూ అధి కారులు ఆగస్టు 8వతేదీ వరకు గుర్తించడం జరుగుతుందన్నారు. సాగు చేసే రైతుల యొక్క జాబితాను మూడు రోజుల పాటు రైతు భరోసా కేంద్రాల వద్ద అభ్యర్థనల కొరకు 9వతేదీ నుండి 11వతేదీ వరకు ఉంచడం జరుగుతుందన్నారు. 12వతేదీ నుండి 13 వతేదీ వరకు అభ్యర్థనలను పరిశీ లి ంచడం జరిగిన తరువాత 14 వతేదీ తుది జాబితా తయారు చేసి మండల వ్యసా యాధికారి లాగిన్‌కి పంపడం జరు గుతుందన్నారు. అలాగే మండల వ్యవసాయా ధికారి జాబి తాను దృవీకరి ంచిన పిదప జాబితాను డికృషి యాప్‌లో పొందుపర్చడం జరుగు తుందన్నారు. రాష్ట్ర స్థాయిలో ధరలు ఖరారు అయిన వెంటనే ఆగస్టు 20 నుండి ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ ప్రక్రియ ప్రారంభం అవుతుందని ఆమె తెలిపారు.

వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ

గద్దర్ మృతితో.. ఒక కుటుంబ పెద్దను కోల్పోయాం

- ఆయన ఉద్యమ స్ఫూర్తి మాతో ఎప్పుడూ ఉంటుంది - తన నివాసంలో గద్దర్‌కు శ్రద్ధాంజలి ఘటించిన పరిటాల సునీత - హైదరాబాద్‌లో గద్దర్ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన పరిటాల శ్రీరామ్, సిద్ధార్థ

అనంతపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త బ్యూరో

ప్రజా గాయకుడు గద్దర్ మృతితో మా కుటుంబ పెద్దను కోల్పో యామన్న బాధ కలుగుతోందని మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం నగరంలో తన నివాసంలో గద్దర్ మృతిపై శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గదర్‌తో తమ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గద్దర్ లాంటి గొప్ప వ్యక్తి మృతి ఎంతో మందికి తీరని లోటని, కానీ మా కుటు ంబానికి అది ఇంకా ఎక్కువగా ఉంటుందన్నారు. పరిటాల రవి బ్రతికి ఉన్న రోజుల్లో గద్దరన్న గురించి చాలా గొప్పగా చెప్పేవారన్నారు. మాకు ఏ కష్టం వచ్చిన ఆయనతో పంచుకున్న రోజులు ఉన్నాయన్నారు. మరో వైపు హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో గద్దర్ భౌతిక కాయాన్ని పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థ సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం గద్దర్ కుమారుడు సూర్యంని వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. చిన్న వయస్సు నుంచి తాము గద్దర్‌ను చూస్తూ పెరిగామని, ఆయన తో మాకు విడదీయరాని బంధం ఉందని శ్రీరామ్ అన్నారు. ఆయన మరణం వ్యక్తిగతంగా తమను తీవ్రంగా కలచివేసిందన్నారు.

నివాళులు అర్పిస్తున్న దృశ్యాలు

జగదీష్ కుటుంబాని ఆర్థిక సహాయం చేసిన ఆలూరి సాంబశివారెడ్డి

బుక్కరాయసముద్రం, ఆగష్టు 7 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని హైస్కూల్ కొట్టాల్లో జగదీష్ (30) బైక్ అదుపుతప్పి కిందపడి బ్రెయిన్ డెడ్ కావట ంతో అవయ వదానం చేసిన విషయం తెలిసిందే. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహా దారులు ఆలూరి సాంబశివారెడ్డి మృతిని ఇంటికి వెళ్లి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపి కుంబానికి భరోసా కల్పించారు. మృతుడు జగదీష్‌కు భార్యతోపాటు ఇద్దరు ఆడపిల్లలు ఉండటంతో ప్రభుత్వం తరుపున సహాయం అందేవిధ ంగా కృషి చేస్తామని భరోసా కల్పించారు. జగదీ ష్ కుటుంబ పరిస్థితులను గుర్తించి వెంటనే రూ.50వేలు ఆర్థిక సహాయం అందజేశారు.వారితో పాటు ఎంపిటిసి 1 కాలవ వెంకటలక్ష్మి భర్త కాలవ నారా యణస్వామి రూ.10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

జగదీష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఆలూరి సాంబశివారెడ్డి

మండల ఎస్సీ సెల్ కన్వీనర్ ను పరామర్శించిన ఆలూరి సాంబశివారెడ్డి

బుక్కరాయసముద్రం, ఆగష్టు 7 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన ఎస్సీ సెల్ మండల కన్వీనర్ వరి కూటి కాటమయ్య అనంతపు రం లోని శ్రీనివాస ఆసుపత్రిలో అనా రోగ్య కారణంతో ఆపరేషన్ జరిగి ంది విషయం తెలుసు కున్న రా ష్ట్ర ప్రభుత్వ విద్యాలసహా దారులు ఆలూరి సాంబశివారెడ్డి ఆసు పత్రి కి వెళ్లి కాటమయ్యను పరామర్శించారు.అనంతరం ఆరోగ్యపరిస్థితుల పై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పేషెంట్ ఆస్పత్రి ఖర్చు ఎంత అవుతుందో అంతా తామే బరిస్తామని ఆసుపత్రి యాజమాన్యానికి ఆలూరి సాంబశివారెడ్డి తెలిపారు.

కాటమయ్యను పరామర్శిస్తున్న సాంబశివారెడ్డి

నేతన్నల సంక్షేమానికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేయూత అందిస్తున్నారు

అనంతపురం రూరల్, ఆగస్టు 07 ప్రభాతవార్త:

రాష్ట్రంలో నేతన్నల సంక్షేమానికి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో చేయూతను అందించడం జరుగుతుందని ప్రజాప్రతిని ధులు, చేనేత కార్మికులు. పేర్కొన్నారు.సోమవారం జాతీయ చేనేత దినోత్స వంను రాచానపల్లి గ్రామ సచివాలయంలో సర్పంచ్ అంజి నేయులు యాదవ్ ఆధ్వర్యంలో ప్రజాప్రతి నిధులు,చేనేత కార్మికులు సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపట్టానికి పాలాభిషేకం చేసి ఘనంగా నిర్వహించారు. మొదట జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాచా నపల్లి నుంచి టవర్‌క్లాక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నేతన్నల సంక్షేమానికి సిఎం వైఎస్ జగన్‌మో హన్‌రె డ్డి ఎంతో చేయూతను అందిస్తు నేతన్నలకు ప్రతి సంవ త్సరం వైఎస్సాఆర్ నేతన్న నేస్తం పథకం ద్వారా రూ.24 వేలు అందిస్తు చేనేతల అభివృద్ధికి పెద్ద పీట వేయడం జరుగుతుందన్నారు. సమాజంలో నివసించే మనుషులకు కూడు,గూడు,గుడ్డ కనీస అవసరాలని ఈ సమాజంలో ఇల్లులేని వారు, కనీ సం తినడానికి తిండిలేని వారు కోట్ల సంఖ్యలో ఉన్నారని కానీ శరీరానికి కప్పుకోవాడానికి బట్టలు లేని వారిని చూసి ఉండరు ఎందుకంటే మనిషి మానాన్ని కాపాడే బట్టలేన్నారు. అదే విధంగా ప్రపంచానికి రంగు రంగుల బట్టలందిస్తున్న చేనేత కార్మికుల జీవి తాలు, కుటుం బాలు నేటికి దుర్భర పరిస్థితుల్లో ఉన్నాయన్నారు. నేతన్నకు అవసరమైన ముడి సరుకు రేట్లు పెరిగిన నేతన్న నేసే వస్త్రలకు గిట్టుబాటు ధర లేక నేసిన వస్త్రాలకు ఆదర ణ లేక నేత కార్మికులు అప్పుల పాలు అయి ఎందరో నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవడం జరుగు తుందని కావున మనం కార్పోరేట్ మాల్స్ లో ట్యాగుల బట్టలు కొని కార్పొరేట్ల సం పదను పెంచే బదులు నేతన్న నేసే చేనేత వస్త్రలను కొని వాటిని ధరించి చేనేత వృత్తిపై ఆధారపడి జీవించే నేతన్నలకు చేయూతనిద్దా మన్నారు. కావున ప్రతి ఒక్కరూ విదేశీ వస్తువులను బహిష్కరించి స్వదేశం లో తయారై వస్తువులను వినియోగిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సిఎం చిత్రపట్టానికి పాలాభిషేకం చేస్తున్న ప్రజాప్రతినిధులు,చేనేత కార్మికులు

బైక్ రాల్వీ చేస్తున్న ప్రజాప్రతినిధులు,చేనేత కార్మికులు.

విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ

- వైస్ ఎంపిపి విజయ, గ్రామసర్పంచు నాగమునెమ్మ

శింగనమల, ఆగస్టు 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యారు లకు సోమ వారం మండల వైస్ ఎంపిపి విజయ గ్రామ సర్పంచు నాగమునెమ్మల ఆధ్వర్యంలో దు స్తులు, నోట్ పుస్తకాలు, పెన్ను లు పంపిణీ చేశారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని చక్కగా చదివి మంచి పేరు తెచ్చుకుని ఉన్నత స్థా యికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌డ బ్ల్యూఓ పక్కీరప్ప, హాస్టల్ వార్డెన్ ఇర్షాద్ అహ్మద్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

శ్రీగుంతకల్లు మస్తాన్ వలి మహోత్సవములు

అనంతపురం అర్బన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

చిన్న పీర్ల పండగ 47వ డివిజ న్ రజాక్ నగర్‌లో స్వామివారికి వెండి గొడుగులను తెలుగు మహి ళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ వన్నూరు, మహే శ్వరి, నాగేంద్ర, కనుమ చౌడ య్య, రవికుమార్, నంద, గుర్రప్ప, రవిచౌదరి, ఓబులేసు, రమేష్, లక్ష్మినా రాయణ, మంజునాథ్, చింటు, సాయి తదితరులు పాల్గొన్నారు.

వెండి గొలుసును అందజేస్తున్న దృవ్యం

చేనేత వస్త్రాలు ధరించి.... నేతన్నలకు చేయూతనిద్దాం

- తోగటవీర కార్పోరేషన్ డైరెక్టర్ పూజారి ప్రభావతి రామ్మోహన్

అనంతపురం రూరల్, ఆగస్టు 07 ప్రభాతవార్త:

రాష్ట్రంలో చేనేత కార్మికులు నేసే చేనేత వస్త్రాలను దరించి నేతన్నలకు చేయూతను అందిందమని తోగటవీర కార్పోరేషన్ డైరెక్టర్ పూజారి ప్రభావతి రామ్మోహన్ పేర్కొన్నారు.సోమవారం జాతీయ చేనేత దినోత్సవంను ఆప్కో ఘనంగా నిర్వహించారు.ఈ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలకు తోగటవీర కార్పోరేషన్ డైరెక్టర్ పూజారి ప్రభావతి రామ్మోహన్ హాజరై చేనేత వస్త్ర ప్రధ ర్శనశాలను ప్రారంభించారు. మొదట జాతీయ చేనేత దినోత్సవం సంద ర్భ ంగా నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ సమాజంలో నివసించే మనుషులకు కూడు,గూడు,గుడ్డ కనీస అవస రాలని ఈ సమాజంలో ఇల్లులేని వారు,కనీసం తినడానికి తిండిలేని వారు కోట్ల సంఖ్యలో ఉన్నారని కానీ శరీరానికి కప్పుకోవాడానికి బట్టలు లేని వారిని చూసి ఉండరు ఎందుకంటే మనిషి మానాన్ని కాపాడే బట్టలేన్నారు. అదే విధంగా ప్రపంచానికి రంగురంగుల బట్టలందిస్తున్న చేనేత కార్మికుల జీవి తాలు,కుటుంబాలు నేటికి దుర్భర పరిస్థితుల్లో ఉన్నాయన్నారు. నేతన్నకు అవసరమైన ముడి సరుకు రేట్లు పెరిగిన నేతన్న నేసే వస్త్ర లకు గిట్టుబాటు ధర లేక నేసిన వస్త్రాలకు ఆదరణ లేక నేత కార్మికు లు అప్పుల పాలు అయి ఎం దరో నేత కార్మికులు ఆత్మహత్య లు చేసుకోవడం జరుగుతు ంద ని కావున మనం కార్పోరేట్ మా ల్స్‌లో ట్యాగుల బట్టలు కొని కా ర్పొరేట్ల సంపదను పెంచే బదులు నేతన్న నేసే చేనేత వస్త్రలను కొని వాటిని ధరించి చేనేత వృత్తిపై ఆధారపడి జీవించే నేతన్నలకు చేయూతని ద్దామ న్నారు. కావున ప్రతి ఒక్కరూ విదేశీ వస్తువులను బహిష్కరించి స్వదేశం లో తయారై వస్తువులను వినియోగిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న పూజారి ప్రభావతి రామ్మోహన్ తదితరులు

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఎఐఎన్‌యు) 37 మందితో నూతన జిల్లా కమిటీ ఎన్నిక

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఎఐఎన్‌యు) 37 మందితో నూతన జిల్లా కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. గౌరవాధ్యక్షులుగా సీతా రామరావ్, అధ్యక్షులుగా వీరు యాదవ్, కార్యదర్శిగా సతీష్, ఉపాధ్యక్షులు సూర్యచంద్రప్రసాద్, మల్లేష్ గౌడ్, సహాయ కార్యదర్శిలుగా నాగరాజు, పురుషోత్తం, చైతన్యప్ర కాష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వీరితో పాటు 28 మంది ఈసి మెంబ ర్లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

04ATP07_04ATP07.qxd 07-08-2023 PM 11:05 Page 1

ప్రజలకు అండగా వైసీపీ ఆవిర్భావం

- సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు ధరికి చేరుస్తున్న ఘనత జగన్‌కే దక్కుతుంది - మరోసారి జగన్‌తో పాటు నన్ను ఆశీర్వదించండి - ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

పామిడి, ఆగస్టు 07 ప్రభాతవార్త

ప్రజలకు అండగా వైసీపీ ఆవిర్భవించిందని ఈనేపద్యంలో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధి ప్రజాసం క్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తూ సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా ప్రజల ధరికి చేరుస్తుం డటం ద్వార వారంతా సుభిక్షంగా ఉన్నారని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రా మిరెడ్డి, జడ్పీ చైర్‌ప ర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. మం డల పరిదిలోని రామరా జుపల్లి గ్రామం నందు సోమవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎంపీపీ భోగాతి మురళీ మోహన్‌రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధు సూన్‌రెడ్డితో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి స్థానిక సర్పంచు ముత్యాలరెడ్డి, అధికారులు ప్రతి ఇంటికి ప్రభుత్వం అదిస్తున్న పథకాలను వివరిస్తూ ముద్రించిన బ్రోచర్లను అందజేశారు. ఈసందర్భంగా గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ విలేఖరులతో మాట్లాడుతూ జగనన్నతోనే ప్రజాభ్యున్నతి సాధ్యం అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాలను అమలు చేస్తున్న జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం గర్వకారణం అని తెలియజేశారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించిన స్వర్గీయ వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని తండ్రికి తగ్గ తనయుడిగా గుర్తింపు పొందిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతూ అన్నివర్గాలకు అర్థికంగా చేయూతనందిస్తూ మార్గదర్శకులుగా నిలుస్తున్నారన్నారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో పాటు నన్ను మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ప్రజలను అభ్యర్థించారు. అంతకుముందు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, జడ్పీ చైర్‌ప ర్సన్ బోయ గిరిజమ్మ, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, కిసాన్‌సె ల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధు సూన్‌రె డ్డి, గుంతకల్లు మున్సిపల్ వైస్‌చైర్‌ప ర్సన్ నైరుతీరెడ్డికి ఘనస్వాగతం పలికిన గ్రామస్థులు, వైసీపీ శ్రేణు లు వారిని సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ప్రభాకర్‌నాయక్, ఆర్ఐ క్రాంతికుమార్, ఏపీసీపీ డీసీఎల్ ఏఈ మధు సూదన్, వైసీపీ రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ చైర్మెన్ సునీల యాదవ్, మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి. నాయకులు జానకి రామిరెడ్డి, జోజోడే కుమార్, నీలూరు హరినాథ్‌రెడ్డి, బెల్లాల రమణారెడ్డి, ఆర్.సి. వెంకట్రా మిరెడ్డి, పార్వతీశ్వర్‌రెడ్డి, పి.కొండాపురం సునీల్‌కుమార్‌రెడ్డి, పి.కొత్తపల్లి ఎం. ఎంహెచ్. అనీల్‌కుమార్‌రెడ్డి, కుమ్మెత లక్ష్మి, నాగేశ్వర్‌రెడ్డి, నారాయణ స్వామి, నక్కా ఓబుళేసు, ఓబుళాపురం ఓబుళేసు, సుధాకర్‌రెడ్డి, మిడుతూరు రామచంద్ర, ఉమేష్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ, జడ్పీటీసీని సన్మానిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి.

జగన్ అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలే విజయతీరాలకు చేరుస్తాయి

- గడపగడపలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 7, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలే వైసిపి పార్టీని విజయతీరాలకు చేరుస్తాయని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని కొండకమర్ల-1 సచివాలయ పరిధిలోని కొండకమర్ల దళిత కాలనీలో నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రతి ఇంటిని సందర్శించారు. స్థానిక నాయకులు, కార్యకర్తల ఆధర్యంలో డప్పు చప్పుల్లలో పూల వర్షం కురిపిస్తూ, మహిళలు మంగళహారతులో ఎమ్మెల్యేకు అపూర్వస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి ప్రజలందర్ని ఆప్యాయంగా పలుకరించారు. సంక్షేమ పథకాల అమలు తీరు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాలనపై అరా తీశారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం దిశగా చర్యలు తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీధర్‌రెడి మాట్లాడుతూ ఎ ఇంటి వద్దకు వెళ్లినా జగనన్న పాలన పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారన్నారు. నాలుగేళ్ల పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను తీసుకువచ్చి వారి అభివృద్ధికి పాటు పడ్డాడన్నారు. ఈ ప్రాంతానికి మణిహారం లాంటి 716జి నేషనల్ హైవేతోపాటు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే తీసు వచ్చిన ఘనత వైసిపి ప్రభు త్వానికే దక్కుతుంద న్నారు. విద్యారంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టి నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలలను కార్పోరేట్ స్థాయి విద్యాలయాలుగా మార్చ రన్నారు. ఇంగ్లీష్ మాధ్యమాన్ని ప్రవేశపెట్టి విద్యా ర్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన ఘనత ఒక్క జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఏ ఇంటి వద్దకు వెళ్లిన జగన్ పాలనకు జనం నీరాజనాలు పడుతున్నారన్నారు. ఎమ్మె ల్యే వెంట తహశీల్దార్ రామనాథరెడ్డి, సింగిల్ విండో ఛైర్మెన్ రామసుబ్బా రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు నిషార్, స్టోర్ డీలర్ శింగనమల బాబు, అగ్రి బోర్డు ఛైర్మెన్ లక్ష్మిరెడ్డి, ఎంపిటిసి నాగప్ప, వైసిపి నాయకులు అల్లాపల్లి వెంకట రమణ, వెంకటనారాయణ, అంజినప్ప, మారెన్న, ఈఓఆర్డీ రాజశేఖర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ కరదీపికను అందచేస్తున్న ఎమ్మెల్యే

నేను వేదవతికి జీవం పోస్తే ఇసుకను కొల్లగొడుతున్న కాపు

- మాజీ మంత్రి కాలవ - సెల్ఫీ ఛాలెంజిలో కాపుపై విరుచుకుపడ్డ కాలవ

రాయదుర్గం,ఆగస్టు 7,ప్రభాతవార్త: దశాబ్దాల కాలంగా నీటీ జాడలెరుగని వేదవతి,హగరికి జలకళ తెప్పిం చేందుకు తన హయాంలో కృషి చేస్తే అదే నది నుండి ఇసుకను తోడేస్తూ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి కోట్లు దండుకుంటున్నాడని మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆరోపించారు.తన 50 వారాల సెల్ఫీ ఛాలెంజిలో భాగంగా టీడీపీ ప్రభుత్వంలో రాయదుర్గం మండలం మల్కాపురం సమీపంలో వేదవతి, హగరిలో నిర్మించిన సబ్ సర్ఫేస్ డ్యాం వద్ద సోమవారం ఆయన 17వ సెల్ఫీ విడియోను విడుదల చేశారు. వర్షాభావానికి తోడు కర్ణాటకలో నదికి అడ్డుంగా చెక్ డ్యాములు నిర్మించడం వల్ల హాగరిలో నీటి జాడలు లెకుండ పోయా యన్నారు.అలాంటా నదికి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు సబ్ సర్ఫేస్ డ్యాములు నిర్మించాలనే బృహత్ ప్రయత్నం తెలుగుదేశం పాలనలో చేశామన్నారు. మలకాపురం సమీపంలో నది గర్భంలో అలాంటి కట్టడాన్ని నిర్మించా మన్నారు.ఈ డ్యామ్ వల్ల నదిలో నీరు పారినప్పుడు,భూగర్భంలో నీళ్లు ఇంకి రైతు బోర్లు రీఛార్జ్ అవుతాయన్నారు. దాదాపు రూ.15కోట్లతో డీ.హీరేహాల్, రాయదుర్గం మండలాల్లో వేదవతి,చిన్న హాగరి నదుల్లో మొత్తం ఐదు డ్యాముల నిర్మాణాలకు అనుమమతులిచ్చామన్నారు.వేదవతికి తిరిగి జీవం పోసే ఈ మహత్తర కార్యాన్ని వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరొందిన రాజేంద్ర సింగ్ చేతుల మీదుగా ప్రారంభించామన్నారు.అప్పట్లో ఆయనకు దర్గహోన్నూరు నుండి భూపసముద్రం వరకు ఎడారిగా ఛాయలు అలుముకున్న ప్రదేశాలను చూపించా మన్నారు.200 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అవుతున్న రాజస్థాన్‌లోనే నదులను బ్రతికించాసని,540 మిల్లీ మిటర్లు వార్షిక వర్షపాతం ఉన్న అనంతపురం జిల్లాలో నదులను బ్రతికిం చడం పెద్ద సమస్య కాదని రాజేంద్ర సింగ్ తమకు సలహా ఇచ్చారని కాలవ గుర్తు చేశారు. నాలుగేళ్లలో ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి హాగరి నుండి పెద్ద ఎత్తున ఇసుకను తరలిస్తూ,కోట్లు గడిస్తున్నాడని ఆరోపిం చారు.రైతుల సంక్షే మం, నదులను బ్రతికించాలనే సంకల్పము టీడీపీ పార్టీ దైతే, నదిని అవినీతి,అక్రమాలకు అడ్డాగా మార్చుకోని సహజ వనరుల దోఫిడి ఇధానం కాపు రామచం ద్రారెడ్డి అని దుయ్యాబట్టా రు. బాధ్యతా యుతమైన తన పాలనకు,కాపు రామచం ద్రారెడ్డి దోపీడీ విధానాలకు మధ్యగల వ్యత్యాసాన్ని ప్రజలు గమనించా లని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రజ లకు,రైతులకు ఉపయోగపడే ఇలాంటి మంచి కార్యక్రమాలు ఒక్కటైనా చేశావా? అని కాపును కాలవ శ్రీనివాసులు నిలదీశారు.

సెల్ఫీ ఛాలెజి విడియోను విడుదల చేస్తున్న దృశ్యం

చంద్రబాబు సీఎం అయితేనే ప్రాజెక్టులు పూర్తవుతాయి

మాజీ మంత్రి పల్లె, జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి - సైకో పోవాలి సైకిల్‌రావాలి

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

అతిరథ మహారథులకు గజమా లతో సత్కరించిన తేదేపా కార్యకర్తలు

మడకశిర టౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

.తెలుగుదేశం ప్రభుత్వంలో ఏవైతే ప్రాజెక్టులు మంజూరై అర్థాంతరంగా లేదా పూర్తిగా రద్దు చేయడం జరిగిందో వాటిని తిరిగి పునర్నిర్మించుకో వాలంటే 2024లో ముఖ్యమంత్రిని చంద్రబాబును చేస్తేనే సాధ్యమవుతు ందని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, జిల్లా అధ్యక్షులు పార్థసారథి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, కళ్యాణదుర్గం ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గంలోని అర్థాంతరంగా ఆగిన హంద్రీనీవా కాలువను ప్రతిపాదనలకే పరిమితమైన రిజర్వాయర్లను, పరిశీలించడానికి టిడిపి నేతల బృందం పర్యటించింది. చంద్రబాబు అధికారంలోకి వస్తేనే ప్రాజెక్టులు పూర్తి : మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి : రాబోయే ఎ న్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే ప్రాజెక్టులు పూర్తి అవుతాయని వేలాది ఎకరాలు సాగులోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. మడకశిర ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతమని ఈ ప్రాంతం సస్య శ్యామలం చేయాలని చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు రెండు రిజర్వాయర్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. రాళ్లపల్లి రిజర్వాయర్‌కు 30 లక్షలు మంజూరు చేసి డిపిఆర్ నివేదికను కూడా తయారు చేసి పరిపాలన అనుమతులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. అయితే వైకాపా అధికారంలోకి రావడంతో వచ్చిన నాలుగు సంవత్సరాలైనా ప్రాజెక్టులుగాని హంద్రీనీవా కాలువలు గురించి పట్టించుకోలేదని ఆరోపించారు. చంద్రబాబు అధికారంలో ఉంటే ఈ రిజర్వాయర్ పూర్తయి ఒక్క టీఎంసీ నీరు ఇక్కడ నిలువ ఉండేది అన్నారు. తద్వారా భూగర్భ జలాలు అభివృద్ధి చెంది వేలాది ఎకరాలు సాగులోకి వచ్చేదన్నారు.

టీడీపీ అధికారంలో రాయలసీమ తాగునీటికి 12500 వేల కోట్లుకేటాయింపు : పార్థీ జిల్లా అధ్యక్షులు పార్థసారథి

2024 నుంచి 2019వరకు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాయలసీమ ప్రాంతానికి సాగునీటి ప్రాజెక్టుల కోసం 12,500 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో రెండు వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. రాష్ట్రానికి 62,000 కోట్ల రూపాయలు వెచ్చించి ఇరిగేషన్‌ను శరవేగంగా అభివృద్ధి పరచాలంటే నుంచి ఉద్దేశంతో పనిచేయడం జరిగిందన్నారు.

మడకశిర ప్రాంతానికి కృష్ణా జలాలు తెచ్చిన ఘనత చంద్రబాబుది : మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర ప్రాంతానికి కష్ణ జలాలు అందించిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ మాత్రం హంద్రీనీవా కాలువ పను లను చేపట్టలేదని, తద్వారా నియోజకవర్గంలోని చెరువులకు నీరు అంది ంచలేని దుర్భర పరిస్థితి ఏర్పడిందన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడే రాళ్లపల్లి రిజర్వాయర్‌కు ఫేస్ వన్ కింద 30 లక్షల రూపాయలు మంజూరు చేసి సర్వే కూడా పూర్తి చేసి ప్రభుత్వానిక నివేదికలు కూడా పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఇన్ చార్జ్ ఉమా మహేశ్వర నాయుడు, మాజీ ఆహుడా చైర్మన్ అంబికా లక్ష్మి నారాయణ, జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు సబ్బరత్నమ్మ, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్, న్యాయవాది రాధాకృష్ణ, మాజీ సర్పంచు చంద్రప్ప, గురుమూర్తి, మల్లికార్జున, డాక్టర్ కృష్ణమూర్తి, నరసింహామూర్తి, తెదేపా జడ్పిటిసి ఉమేష్, కళ్లుమరి సర్పంచు నాగరాజు, తెలుగు యువత నాయకులు తిమ్మరాజు, బేకర్లపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం - ఎమ్మెల్యే శంకర నారాయణ

రొద్దం,ఆగష్టు 7,ప్రభాతవార్త: రొద్దం మండలంలో పెద్దగువ్వలపల్లి మరియు చిన్నగువ్వలపల్లి గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా ఎమ్మెల్యే శంకర నారాయణ పాల్గొన్నారు.ఎమ్మెల్యేతో పాటు నాయకులు,ప్రజా ప్రతినిదులు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లుతో కలసి ప్రతి గడప గడపకు వేళ్లి జగన న్న ప్రభుత్తం చేస్తున్న అభివృద్ధి మరియు వారి కుటుంబాలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఎమ్మెల్యే శంకర నారాయణకు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.ఎ ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యేకు సాదర స్వాడతం పలుకుతూ, జగనన్న ప్రభుత్వంలో మేము లబ్ది పోందుతున్నామని గ్రామస్తు లు వ్యక్తం చేశారు.అలాగే ఈ కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రజల వ్యక్తిగత సమస్యలను సైతం తెలుసుకొని వాటిని అక్కడే అధికారుల సమ క్షంలో పరిష్కారం చూపారు.గ్రామంలోని లక్ష్మి నరసమ్మ అనే వృద్దురాలు ఇంటిని సందర్శించినప్పుడు ఆమె ఆరోగ్య రీత్యా ఇబ్బందుల్లో ఉందని తెలిసి తన ఆరోగ్య చికిత్స కోసం ఆర్థిక సహా యాన్ని ఎమ్మెల్యే శంకర నారాయణ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ,మండల కన్వీనర్లు, జడ్పి టిసి,ఎంపిటిసి,ఎంపీపీ,స్థానిక సర్పంచ్,ఎంపిటిసిలు ,సర్పం చ్‌లు, వైసీపీ ముఖ్య నాయకులు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శంకర నారాయణ,ఎమ్మెల్సీ మంగమ్మలను సన్మాణాస్తున్న జెట్టీ సుబ్బమ్మ

వృద్దురాలు లక్ష్మినరసమ్మకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే

గుడిబండలో పర్యటించిన తేదేపా జిల్లా నాయకులు

- బ్రహ్మరథం పట్టిన మండల ప్రజలు

గుడిబండ, ఆగస్టు 7 ప్రభాతవార్త

గుడిబండ మండల వ్యాప్తంగా అర్ధాంతరంగా ఆగిపోయిన గురుకుల భవనాలు రాళ్లపల్లి రిజర్వాయర్‌ను మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు పార్థసారథి, పల్లె రఘునాథరెడ్డి, ఉమా మహేశ్వరనాయుడు, పార్థసారథి, అంబికా లక్ష్మినారాయణ, డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి, పూల నాగరాజు సందర్శించారు. ఈ క్రమంలో మండల ప్రజలు వారికి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ.. ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చి నిలబెట్టారని కావున ప్రజల కోసం నిరంతరం పాటుపడే చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకునిరాష్ట్రాన్ని కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం తెలుగుదేశం పార్టీ హాయంలో మంజూరై నిలిచి పోయిన రాళ్లపల్లి రిజర్వాయర్‌ను అదే విధంగా అర్ధాంతరంగా ఆగిపో యిన గురుకుల పాఠశాల భవనాలను సందర్శించారు. తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం రాగానే రాళ్లపల్లి రిజర్వాయర్‌ను పూర్తి చేస్తామని అర్ధాంతరంగా ఆగిపోయిన గురుకుల పాఠశాలను పూర్తి చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, అగళి జడ్పిటిసి ఉమేష్, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, లాయర్ రాధాకృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, జయకుమార్, ఐటిడిపి అధ్యక్షుడు కాంతరాజు, దుర్గేష్, మల్లికార్జున్, డాక్టర్‌కృష్ణమూర్తి, నజీర్, భోజరాజు, శ్రీనాథ్, నరేంద్ర, నారాయణ ప్ప, వెంకటేష్, బూదిపల్లి జయరాం, రాజేంద్ర, బాదిపల్లెప్ప కార్యకర్తలు పాల్గొన్నారు.

రాళ్లపల్లి రిజర్వాయర్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న తేదేపా జిల్లా నాయకులు

ఆగిపోయిన గురుకుల పాఠశాలను సందర్శిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

ప్రభుత్వం నిర్ణయించిన ధరలే తీసుకోవాలి

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి - ఎక్కడా పొరపాటు జరగరాదు - రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్‌ప్రతాప్‌రెడ్డి

శింగనమల, ఆగస్టు 7 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరలే ఎన్‌డిఓ ఆపరేటర్లు తీసుకో వాలని, త్వరలోనే రేషన్ దుకాణా లలో ప్రజలకు కందిపప్పును పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటు న్నామని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్‌ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఆయన సోమవారం మండల పరిధిలోని పెర వలి జిల్లా పరిషత్ హైస్కూల్, మండల కేంద్రంలో స్టాక్‌పాయింట్, అనంతరం అంగన్‌వాడీ కేంద్రం బిసి బాలుర వసతి గృహం, కెజిబివి పాఠశాల, ఎస్సీ బాలుర వసతి గృహం, చౌకధా న్యపు దుకాణాన్ని తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాక్ పాయిం ట్‌లో డీలర్లకు పంపిణీ చేసే బియ్యం 50 కెజిలకుగాను 46 కెజిలు రావ డాన్ని ఆయన గమనించి డీలర్లకు కచ్చిత మైన తూకం అందించాల న్నారు. అలాగే సమయం ముగిసిన కందిబేడలను గమనించి వీటిని పాఠశాలలకు పంపవద్దని కచ్చితమైన సమయానికే పాఠశాలలకు పంపాలని పేర్కొన్నారు. అనంతరం బిసి బాలుర వసతి గృ హంలో విద్యార్థులతో మాట్లాడుతూ. . విద్యార్థులకు వారానికి 11 గుడ్లు, 3 సార్లు చికెన్ ఇస్తున్నామని, రాష్ట్ర ప్రభు త్వం విద్యార్థుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వారి కి చక్కటి అవకాశ్యాలు కల్పిస్తోందని, విద్యార్థులు కూడా ప్రభుత్వం కల్పిస్తున్న అవకా శాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో ఉన్న ఊరికి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు చక్కటి పేరు తీసు కురావా లని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికీ తాను 16 నెలలుగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా పని చేస్తున్నానని, అయితే ఎక్కడా లేని విధంగా శింగన మల నియోజకవర్గంలో చక్కటి వాతావరణం, విద్యార్థులకు ఏ సమస్యలు లేకుం డా అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని భవిష్యత్తులో కూడా ఇలాగే కొనసాగాలని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

స్టాక్‌పాయింట్లలో బియ్యం తూకం వేస్తున్న దృశ్యం

బిసి హాస్టల్ విద్యార్థులను మాట్లాడుతున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్‌ప్రతాప్‌రెడ్డి

అంగన్‌వాడీ రిజిస్ట్రార్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

గుడిబండలో డివిజన్‌స్థాయి స్పందన కార్యక్రమం - కార్యక్రమంలో పాల్గొన్న సబ్ కలెక్టర్ కార్తిక్

గుడిబండ, ఆగస్టు 7 ప్రభాతవార్త

గుడిబండ మండల పరిషత్ కార్యాలయంలో పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తిక్ స్పందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మండలంలోని పలు గ్రామాల నుంచి రైతులు, ప్రజలు స్పదన కార్యక్రమానికి విచ్చేసి వినతిపత్రం అందించారు. అలాగే గుడిబండ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ నాయక్, వారి స్బింది, జడ్పిటిసి భూతరాజు, మాజీ ఎంపిపి ఎల్కె నరసింహప్ప, గుడిబండ మాజీ సర్పంచు ఈరలక్కప్ప, విఆర్ఏ నంసింహమూర్తితోపాటు ప్రజలు ప్రభుత్వ హాస్టల్ ఏర్పాటు చేయాలని సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ కార్తిక్ మీడియాతో మాట్లాడుతూ.. స్పందన కార్యక్రమంలో 74 అర్జీలు అందాయని త్వరలోనే ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు నాగభూషణం, డిప్యూటీ తహశీల్దారు మహ బూబ్ పీరన్, భూ రీసర్వే డి ప్యూటీ తహశీ ల్దారు రాంభూ పాలరెడ్డి, ఎంపిడిఓ రామా రా వు, ఏఎస్ఐ చంద్రశేఖర్, ఐసి డిఎస్ సిడిపిఓ పద్మావతి, ఈఓ ఆర్డి నాగరాజు నాయక్, ఏ పిఓ భార్గవి, ఏపిఎం ముత్యాలప్ప, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ వీర నరేష్, వివిధ శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అర్జీలను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ కార్తిక్

.డీలర్లసమస్యలు పరిష్కరించండి

- ఫుడ్ కమిషన్ చైర్మన్‌ను కోరిన డీలర్ల సంఘం నేతలు

ఫుడ్ కమిషన్ చైర్మన్‌ను సన్మానిస్తున్న డీలర్ల సంఘం నేతలు

అనంతపురం సిటీ, ఆగస్టు 7 ప్రభాతవార్త

తమ సమస్యలను ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం దిశగా సహకరిం చాలని డీలర్ల సంఘం నేతలు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్‌ప్రతాప్‌రెడ్డిని కోరారు. నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో డీలర్ల సంఘం నేతలు ఫుడ్ కమిషన్ చైర్మన్‌ను కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారి సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఐసిడిఎస్ ఎండిఎం కమిషన్ లు పెండింగ్‌లో ఉన్నాయని, 2020 ఆగస్టు నెల రేషన్‌కు సంబంధించి డీలర్ కమిషన్ రావాల్సి ఉందని వాటిని త్వరితగతిన మ